

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 28 ఏప్రిల్ 2023





# గోదావరి సరిహద్దులో అలర్ట్

**నవతెలంగాణ-మహదేవపూర్**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం దంతేవాడ జిల్లాలో మావోయిస్టులు మందు పాత్ర పేల్చిన ఘటనలో పదిమంది, ఒక డ్రైవర్ చనిపోవడంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం గోదావరి సరిహద్దు ప్రాంతాలలో విస్తతంగా తనిఖీలు చేపట్టారు. కాటారం డీఎస్పి రాహమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం గోదావరి అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ చేశారు. మహదేవపూర్ మండలం మెడిగడ్డ బ్యారేజ్ వద్ద విస్తతంగా తనిఖీలు చేపట్టారు. కాటారం డీఎస్పీ పరిధి విస్తతంగా తణిఖీలు చేపట్టారు. గోదావరి పరివాహక ప్రాంతంలో విస్తతంగా తనిఖీలు చేశారు. మావోయిస్టులు గోదావరి దాటి ఇటువైపు రాకుండా గాలింపు చర్యలతోపాటు పాటు జల్లెడ పడుతున్నారు. ఈ తనిఖీలలో మహదేవపూర్ సిఐ టి కిరణ్, మహదేవపూర్, కాళేశ్వరం పలిమల ఎస్‌ఐలు ఎం రాజ్ కుమార్, భవాని సేన లక్ష్మణరావు, అరుణ్ కుమార్, సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.




## నన్ను సస్పెండ్ చేసే అధికారం వాళ్ళకెక్కడిది

### కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్**

తాను పిసిసి సభ్యుడినని, ఆ స్థాయిలో ఉన్న తనను సస్పెండ్ చేసే అధికారం డిసిసికి ఉంటుందా, ఆ మాత్రం కనీస పరిజ్ఞానం లేని వారు రాజకీయాలను విడిచిపెట్టి ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఉన్న ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యకర్తలతో, నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రజలే దేవుళ్లుగా భావించే నేను వారం రోజులుగా నియోజకవర్గంలో వడగళ్ళకు నష్టపోయిన రైతుల వెంట ఉండి పరిహారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని, ఈ రోజు కూడా కలెక్టరేట్‌కు వెళ్ళి కలెక్టర్ సెలవులో ఉండడంతో అదనపు కలెక్టర్‌కు నష్టపరిహారం కోసం వినతిపత్రం అందజేశానని చెప్పారు. ప్రజలకు దూరమైన నాయకులు అకస్మాత్తుగా ప్రత్యక్షమై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు తరిమి కొడుతారన్నారు. కమిటీలన్నీ రద్దు అయ్యాయని, డిసిసిలు లేవని, త్వరలోనే కొత్త కమిటీలతో పాటు డిసిసిని కూడా నియమిస్తారని చెప్పారు. వడగండ్ల రైతులను ఆదుకోవాలంటూ ఒకే రోజు 7 మండలాల్లో పరటించానని, నా స్వతం నియోజకవర్గం అయినందున ఇక్కడే ఉంటున్నానని, పదవుల కోసం రాజకీయాలు చేసే వాడిని కాదని, రాజకీయాల్లో ఖర్చు పెడుతున్నదెవరో, కూడ బెడుతున్నదెవరో అందరికి తెలుసునన్నారు. 40 ఏళ్ళుగా నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన నాయకుల ఆటలు ఇక చెల్లవన్నారు. వారికి ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు.

### భట్టి యాత్రను విజవయవంతం చేయాలి

సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాద యాత్ర నేడు నర్మెట మండలం అబ్దుల్‌నాగారం వద్ద జనగామ నియోజకవర్గంలో ప్రవేశిస్తుందని, కార్యకర్తలు, నాయకులు పాద యాత్రకు ఘనంగా స్వాగతం పలుకాలని పిలుపునిచ్చారు. 28 రాత్రి నర్మెటలో, 29 రాత్రి జనగామలో బస చేస్తారని, 30న మధ్యాహ్నం పెంబర్తి వద్ద ఆలేరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. మార్గ మధ్యలో ఉన్న గ్రామాల ప్రజలు పాద యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాద యాత్రను విజయవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ ఐక్యతను చాటాలన్నారు. కాగా అంతకు ముందు గోపిరాజుపల్లికి చెందిన లింగాల నర్సిరెడ్డి, అడవికేశ్వాపూర్‌కు చెందిన బన్సీలాల్, పట్టణానికి చెందిన గిన్నారపు ఆనంద్, బొట్ల మల్లయ్య, మద్దూరుకు చెందిన రాచకొండ ఉప్పలయ్య, వడ్లకొండకు చెందిన గోదల నర్సయ్యలు మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కంటే తామే సీనియర్లమని, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పొన్నాలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఈ మేరకు పిసిసికి, ఎఐసిసికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, మేడె నర్సింగరావు, జిల్లేల సిద్దారెడ్డి, సిద్దెంకి మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిరాములు, మోటె శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు..

# నాడు 'జంగా' నేడు 'కొమ్మూరి'

## • జనగామ కాంగ్రెస్‌లో రచ్చ



**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో వివాదాలు నిత్యకృత్యమయ్యాయి. నాడు హన్మకొండ, నేడు జనగామ జిల్లా కాంగ్రెస్‌లో అదే వివాదం నెలకొనడం గమనార్హం. గతంలో హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డిని సస్పెండ్ చేసినట్టుగానే తాజాగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్‌సాన్‌పల్లి లింగాజీ, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రాథమిక సభ్యత్వం రద్దు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశిస్తున్న 'కొమ్మూరి' అడ్డు తొలగించుకోవడానికే ఈ చర్యలు చేపట్టినట్లు 'కొమ్మూరి' వర్గం ఆరోపిస్తుంది. పిసిసి సభ్యుడైన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని జనగామ డిసిసి కమిటీ నేతలు సస్పెండ్ చేయడానికి గాని, ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయడానికి ఎలాంటి అధికారం లేకపోయినా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం వివాదంగా మారింది. ఈ నిర్ణయం వెనుక పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య హస్తమున్నట్లు సమాచారం. 'జంగా' డిసిసి అధ్యక్షుడిగా వుండి వరంగల్‌పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తానని ప్రకటించి అక్కడ పర్యటించడం పట్ల అక్కడ పార్టీ టికెట్‌నాశిస్తున్న హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సీరియస్‌గా తీసుకొని తనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. 'జంగా' సైతం పిసిసి సభ్యుడు కావడం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో ఇటు వరంగల్ పశ్చిమ, అటు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న పరిణామాలు పార్టీ శ్రేణుల్లో గందరగోళాన్ని సృష్టించాయి. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. జనగామ నియోజకవర్గంలో ఒకవైపు 'పొన్నాల' వర్గం, మరోవైపు 'కొమ్మూరి' వర్గం ఎవరికి వారు కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో జనగామ డిసిసి అధ్యక్షుడిని సైతం ఈ విభేదాల నేపథ్యంలోనే టిపిసిసి నేటికీ పెండింగ్‌లో పెట్టింది. ఇదిలావుంటే జనగామ డిసిసి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జంగా రాఘవరెడ్డికి, పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మధ్య విభేధాలున్నాయి. 'జంగా'కు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వున్న 'పొన్నాల' అనుచరుడు మస్‌సాన్‌పల్లి లింగాజీల మధ్య ఆధిపత్య పోరు వుంది. ఈ క్రమంలో జిల్లా కాంగ్రెస్‌లో గందరగోళం ఉంది. అలాగే సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర జనగామ నియోజకవర్గం నర్మెట్ట మండలంలో ప్రవేశించడానికి ఒకరోజు ముందు 'కొమ్మూరి' ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ ప్రకటించడం వ్యూహాత్మకంగా కనిపిస్తుంది. నర్మెట్ట మండలంలో 'కొమ్మూరి'కి పట్టుండడంతో 'కొమ్మూరి'ని నైతికంగా దెబ్బతీయడానికే ఈ ప్రకటన చేయించారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఈ వ్యవహారం వెనుక 'పొన్నాల' హస్తమున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### క్రమశిక్షణా సంఘం ఏం చేస్తున్నట్లు ?

టిపిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటైన క్రమశిక్షణా సంఘం ఏం చేస్తుందనే విషయంలో పార్టీలో గందరగోళం నెలకొంది. పిసిసి సభ్యులను సస్పెండ్ చేసే అధికారం, వారి ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం డిసిసిలకు వుందా ? లేదా ? ఈ అధికారం ఎవరికి వుంది ? అనే విషయాలపై టిపిసిసి స్పష్టత నివ్వకపోవడంతో ఎవరిష్టమొచ్చినట్లు వాళ్లు వ్యవహరిస్తున్నారని పలువురు సీనియర్లు వాపోతున్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసినట్లయితే జిల్లా కమిటీలు టిపిసిసికి, క్రమశిక్షణా సంఘానికి ఫిర్యాదు చేయాల్సి వుండగా, అవేవి చేయకుండా నేరుగా జిల్లా కమిటీలే నిర్ణయాలు తీసుకొని ప్రకటనలు చేయడం గతంలో హన్మకొండ జిల్లాలో, తాజాగా జనగామ జిల్లా కాంగ్రెస్‌లో అంతర్గత విభేధాలను బహిర్గతం చేశాయి. హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ టికెట్‌నాశిస్తూ జనగామ డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆ నియోజక వర్గంలో పర్యటించడాన్ని హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి తీవ్రంగా పరి గణించి తానే 'జంగా'ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవహారంపై 'జంగా' స్పందిస్తూ నేను పిసిసి సభ్యుడినని, నన్ను సస్పెండ్ చేసే అధికారం హన్మకొండ డిసిసి అధ్యక్షుడికి లేదని కౌంటర్ ఇచ్చారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ వ్యవహారంలో జరుగుతున్న పోటీ నేపథ్యంలోనే అడ్డు తొలగించుకోవడానికి చేస్తున్న చర్యలు పార్టీలో వివాదాస్పదంగా మారాయి. తాజాగా 'కొమ్మూరి' సైతం నేను పిసిసి సభ్యుడినైనందునా నా ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం డిసిసికి లేదని స్పష్టం చేశారు. నేను పిసిసి సభ్యుడిని కాబట్టే ఎఐసిసి అధ్యక్షుని ఎన్నికలో ఓటేశానని ప్రకటించారు. హన్మకొండ, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీలలో నెలకొన్న ఈ వివాదాలు పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారాయి.



## అక్రమంగా గంజాయి తరలింపు

### నలుగురు అరెస్ట్

### వరంగల్ సీపీ ఏవి రంగనాథ్

**నవతెలంగాణ-వరంగల్**

ఆటోలో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారని వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పబ్బతి సాగర్(ఆటో డ్రైవర్,ఉప్పరపల్లి, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా), అంగిడి ఉమాశంకర్(ఆటో డ్రైవరు నివాసం గుండ్ల సింగారం. హనమకొండ), భూక్యా సునీత(రెడ్డి కాలనీ, హనుమకొండ), రామీనడ్ల చింటూ(కూలీ, శాయంపేట) నలుగురు ఆంధ్రప్రదేశ్ నుండి వరంగల్ మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతుండగా టాస్క్ ఫోర్స్ కేయూసీ పోలీసులు రెడ్డిపూరం శివారు లో పట్టుకున్నారు. మరో ఐదుగురు నిందితులు రాము(కలిమెల, ఒడిస్సా రాష్ట్రం), పారుపల్లి కార్తీక్(గట్ల కనపర్తి, శాయంపేట), శివ(హైదరాబాద్), ఉపేందర్(హైదరాబాద్), భూక్యా వంశి(కూలీ, రెడ్డి కాలనీ, హనుమకొండ) పరారీలో ఉన్నారు. అరెస్ట్ అయిన వారి నుంచి సుమారు రూ. 07 లక్షల విలువగల 35 కిలోల గంజాయి, 3 సెల్ ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కలిమెలకు చెందిన రాము నుండి ఎండిన గంజాయిని కోనుగోలు చేసి పబ్బతి సాగర్ ఆటోలోని సౌండ్ స్పీకర్ లలో అమర్చి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. దీనికి ఎస్కార్ట్ వాహనం ఒక కారు లో మరో నలుగురు నిందితులు పారుపల్లి కార్తీక్ , శివ, ఉపేందర్ లు ప్రయాణిస్తున్నారు. పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా వారు పట్టు పడ్డారు. ఎస్కార్ట్ వాహనం (కారు) లో ఉన్న నలుగురు నిందితులు పరారయ్యారు. నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రతిభ కనబర్చిన టాస్క్ ఫోర్స్ ఏసిపి జితేందర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు శ్రీనివాసరావు, జనార్ధన్ రెడ్డి, దయాకర్ ఎస్సైలు , తదితరులను సీపీ అభినందించారు.



## పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తాం

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నవతెలంగాణ-రేగొండ**

మండలంలోని రామన్నగూడెం రామన్నగూడెం తండా, గోరుకొత్తపల్లి గాంధీనగర్ నిజాంపల్లి గ్రామాలలో అటవీ ప్రాంతాలలో ఉన్న పోడు భూముల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని రైతులు ఎలాంటి అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. ఈ గ్రామాల్లో లోని 525, 460, 393, 662, 663,10 93 లోని భూములలో కాస్తులో ఉన్న రైతులకు సర్వే చేసి నిజమైన రైతులకు పట్టాలు అందించేందుకు కషి చేస్తామని కలెక్టర్ రైతులకు సూచించారు. దీంతో వెయ్యి నుండి రెండువేల మంది రైతులకు పట్టాలు అందడంతో రైతులకు రైతుబంధు రైతు బీమా వర్తిస్తుందని అన్నారు. మధ్య దళారులకు నమ్మి ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. ఒక కార్యచరణ ప్రకారం వేగవంతంగా సర్వే చేసి మే చివరి వరకు రైతులకు పట్టాలు అందేందుకు అధికారులు పనులు చేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి నిజమైన రైతులను గుర్తించి అవకతవకలు లేకుండా సర్వేలు చేసి నిజంగా మోక మీద ఉన్న రైతులకు పట్టాలు అందించేందుకు కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కష్ణంరాజు, రేంజ్ ఆఫీసర్ నాగరాజు తాసిల్దార్ షర్ఫుద్దీన్ ఎంపీపీ లక్ష్మీ రవి ఎంపీటీసీ సుమలత బిక్షపతి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రసాద్ రావు సర్పంచులు బిఖ్య నాయక్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులులొంగిపోతే పునరావాసం కల్పిస్తాం

### మావోయిస్టు దంపతుల లొంగుబాటు

### సీపీ ఏవి రంగనాథ్

**నవతెలంగాణ-వరంగల్**



మావోయిస్టులు లొంగి పోతే పునరావాసం కల్పిస్తామని వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏవి రంగనాథ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కాసరనేనీ రవికుమార్ అలియాస్ అజిత్ అలియాస్ మున్నా అలియాస్ సూర్య(కంభంపాడు గ్రామం మాచర్ల మండలం గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్), భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజనల్ కమిటీ మెంబర్, మణుగూరు ఎల్‌వోఎస్ కమాండర్ మడిని అలియాస్ కల్పన(చర్ల మండలం భద్రాద్రి గురు ఎల్‌ఓ ఎస్ డిప్యూటీ కమాండర్) లొంగి పోయారని తెలిపారు. విప్లవ భావాలు కలిగి ఉన్న రవికుమార్ 2012లో ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ట్రెడ్ యూనియన్ లో జాయిన్ అయ్యాడన్నారు. నాటి నుంచి ఆయా దళాల్లో కమాండర్‌గా కొనసాగుతూ పలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడు. చతిస్‌గడ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం పోలీస్ స్టేషన్‌లో పోలీస్ పికెటు, పోలీసుల ప్రజాప్రతినిధులు సాధారణ ప్రజలపై దాడులకు పాల్పడిన సంఘటనల్లో రవికుమార్ నిందితుడు. కాగా అతను లొంగిపోయినందుకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల రివార్డును ప్రకటించింది. అలాగే మాడిమి సోమిడి అలియాస్ కల్పన 2017లో మావోయిస్టు పార్టీలో చేరింది. నాటి నుంచి పలు దలాల్లో పనిచేసింది. 2021లో సూక్మ జిల్లా జీరామతి గ్రామంలో పోలీస్ బలగాలపై దాడికి పాల్పడిన సంఘటనలో ఈమె పై రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయలు రివార్డు ప్రకటించింది. ప్రస్తుతం రోజుల్లో మావోయి స్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చకపోవడంతో లొంగిపోయింది. జన జీవన ప్రవంతిలో కలిసి ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని స్వేచ్ఛగా జీవనం గడపాలనే ఆలోచనతో మావోయిస్టుల దంపతులు లొంగిపోవడం జరిగిందని సీపీ తెలిపారు.

# పిడుగుపాటు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

### సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

**నవతెలంగాణ-తాడ్వాయి**



మండలంలోని గత రెండు రోజుల క్రితం మంగళవారం లింగాల గ్రామంలో పిడుగుపాటుకు పది పశువులు మరణించాయని, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పశువులు మరణించిన బాధిత ఆదివాసి గిరిజన రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నలుగురు రైతులకు సంబంధించిన పది పశువులు సుమారు మూడు లక్షల 20 వేల రూపాయలు విలువైన పశువులు మతి చెందాయని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో దుక్కిటెద్దులు కొనుక్కోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడతారని, ప్రభుత్వం నష్టపరిహారం అందించాలన్నారు. గుర్తించిన పశువుల మొత్తానికి మూడు లక్షల 50 వేల రూపాయలు నష్టపరిహారం అందేలా కషి చేయాలన్నారు. పిడుగుపాటుకు చాపల సుధాకర్ నాలుగు పశువులు, చాపల కాంతారావు కి చెందిన మూడు పశువులు, పూసమ్ నారాయణ రెండు పశువులు, పూనెం రామయ్య పశువులు మృతిచెందాయన్నారు. ఈ కార్యక్రమంలో పూకే నాగేశ్వరరావు, పూసమ్ నారాయణ, పూణెం రామయ్య, చేపల కాంతారావు, చాపల సుధాకర్ ,గొంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి'

**నవతెలంగాణ భూపాలపల్లి**



తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి జయశంకర్ విగ్రహం మీదుగా ఆర్డీవో కార్యాలయానికి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందించారు. అనంతరం అదే ర్యాలీతో కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్లకు వేరువేరుగా వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 12న విధుల్లో చేరారని, 4 సంవత్సరాలు ముగిసిన ఇంకా ప్రభుత్వం రెగ్యులర్ చేయలేదన్నారు.వారిని క్రమబద్ధీకరిస్తూ జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాలను సర్వీస్ కాలంగా పరిగణించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న పొరుగు సేవల పంచాయతీ కార్యదర్శిలను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారు పనిచేసిన కాలాన్ని ప్రొహిబిషన్ కాలంలో భాగంగా గుర్తించి క్రమబద్ధీకరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శిల క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలన్నారు. వన్ నోటిఫికేషన్ వన్ టైం రెగ్యులరైజేషన్ జాయినింగ్ తేదీని బట్టి సర్వీస్ కలపాలని ,317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు. పరస్పర బదిలీలు భార్యాభర్తల బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాము, కోశాధికారి మనోజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్, నరేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, కష్ణ, సిహెచ్ రాజు, సజన్ ,సందీప్ , లతోపాటు వేణు వీర బొజ్జ ప్రవీణ్, స్వామి ,నరేష్, ఇంద్రసేనారెడ్డి, రమేష్, కర్ణాకర్, శ్రీకాంత్ లతోపాటు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లి పంప్‌హౌజ్‌లో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-భూపాలపల్లి**



స్నానానికి వెళ్లి వ్యక్తి మతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్ గ్రామానికి చెందిన నగునూరి శ్రీకాంత్ (34) అనే వ్యక్తి గొల్లబుద్దారంలో ఉంటూ కార్పెంటర్గా పని చేస్తున్నాడు. ఈ నెల 24వ తేదీన ఆజాంనగర్ లోని తన ఇంటి నుంచి పనికి వెళ్తున్నానని చెప్పి వెళ్ళాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం గొల్లబుద్దారం పంప్ హౌజ్లో గుర్తు తెలియని శవం కనిపించగా వాట్సాప్ గ్రూపులో చూసి శ్రీకాంత్ కుటుంబీకులు గమనించారు. వారు పోలీసులను ఆశ్రయించగా మతి చెందిన వ్యక్తి శ్రీకాంత్ గా గుర్తించారు. ఇదే విషయమై మతుడి సోదరుడు కిరణ్ తన అన్నయ్యకు ఈత రాదని, స్నానానికి వెళ్లే మత్యువాత పడి ఉంటాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

### జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

**నవతెలంగాణ-గణపురం**

జిల్లాలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. మండలంలో ఉన్న భూ సమస్యల పరిష్కారం పై తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. భూ సమస్యల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజల వద్ద నుండి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. మండల పరిధిలో ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పనులు, మొక్కల పెంపకం, ఉపాధి హామీ పనులు, వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. మండలంలోని భూ సమస్యలపై త్వరలో ప్రత్యేకంగా ప్రజావాణి లాంటి కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తుల స్వీకరించి రెండు నెలల సమయంలో వాటిని పరిష్కరించే దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్. ఎంపీడీవో అరుంధతి, ఏపిఎం ధర్మేంద్ర గౌడ్, ఎంపిఓ హరిచంద్ర రెడ్డి, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, డిటి వినయ్ కుమార్ పంచాయతి కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు



## జాతీయ రహదారిపై భద్రత ఏదీ ?

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



163 వ జాతీయ రహదారిపై ప్రయాణికులకు వాహనదారులకు భద్రత అధికారులకు బాధ్యత కరువైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎవరు ఏం చేసినా ఎలా చేసినా చెల్లుతుంది అధికారులు పట్టించుకోరని ధీమా తో ఇస్తా రజక వివరిస్తున్నారు.మండలంలోని గోవిందరావుపేట పసర గ్రామాల మధ్య రాఘవపట్నం ప్రాంతంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇష్టారా జ్యంగా హైవేపై నిర్మాణాలు చేపట్టింది. జాతీయ రహదారిని ఆనుకొని బంకు యాజమాన్యం వేసిన ఫుట్ పాత్ టైల్స్ నిర్మాణాలు ఎత్తువంపులుగా మారి నీరు నిలువ ఉండి పలు వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. రాత్రి వేళల్లో ఇవి స్పష్టంగా కనపడకపోవడం అక్కడ వాహనాలు నిలిపి ఉంచడం వల్ల తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంకు యాజమాన్యం ఆర్ అండ్ బీ రహదారిని దాటి నేషనల్ హైవే వెంట ఫుట్పాత్ నిర్మాణాలు చేపట్టిన ఇప్పటివరకు జాతీయ రహదారి అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా 163 వ జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాణాలు పోకముందే ప్రమాదాలను నివారించాలని ప్రాధేయ పడుతున్నారు. గతంలో 163వ జాతీయ రహదారి డిఈ, ఈఈ లకు తెలుపగా వెంటనే స్పందించి ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ పట్టించుకోకుండా ఉన్నారు. దీంతో అధికారులు బంకు యాజమాన్యంతో ఏమైనా కమిట్ అయ్యారా అనే అనుమానాలు ప్రజల్లోనూ ప్రయాణికుల్లోనూ సందేహాలు నెలకొన్నాయి. ప్రయాణికులు ప్రజల సందేహాలకు అనుమానాలకు అధికారులు జవాబుదారీగా వ్యవహరించాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**: ఎన్‌హెచ్-163 ఏఈఈ మదన్‌మోహన్**

ప్రమాదాల విషయమై దృష్టికి వచ్చింది. సదరు పెట్రోల్ బంక్ యాజమాన్యంతో మాట్లాడి టైల్స్ ను సరి చేయించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. ప్రయాణికుల వాహన యజమానుల కు భద్రత ఉండేవిధంగా పనిచేస్తాం.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ



# మొక్కుబడిగా జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-జనగామ**

జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ సమావేశం హాల్లో చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పట్టణ ప్రజల సమస్యలను చర్చించకుండానే కానిచ్చారని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీని వాటిపై చర్చించి పరిష్కరించిన దాఖలాలు



లేవని విమర్శిస్తున్నారు. ఈ సర్వసభ సమావేశంలో అధికార పార్టీ పాలక మండలికి కావాలసిన పది ఎజెండా అంశాలను ఆమోదించుకున్నట్లు విమర్శిస్తున్నారు. సర్వసభ్య సమావేశంలో చైర్పర్సన్ పోగల జమున మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలోకమిషనర్ జె. రజిత, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వేను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

**నవతెలంగాణ-చిట్యాల**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని నైన్ పాక, చైన్ పాక, గోపాలపురం, మచిని పర్తి, జడల్ పేట, ఒడితల, వెంచరామి, దూతుపల్లి గ్రామాలలో భూ సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. వీటి సమస్యల సాధన కోసం ముగ్గురు సర్వేయర్లను నియమిస్తున్నట్లు చెప్పారు. రెండు మాసాల్లో సమగ్రమైన సర్వే నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సర్వేయర్ హరీష్ ఉన్నపలంగా తప్పుకున్నట్లు అధికారులు



కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా అధికారులతో మాట్లాడిన కలెక్టర్ ముగ్గురు సర్వేయర్లను కేటాయించాలని తెలిపారు. జూన్ నాటికి పూర్తి సర్వే నివేదికలను అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో 63 సర్వే నెంబర్లో ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియం స్థలాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. 63 సర్వేనెంబర్ లోని స్థలం యోగ్యంగా లేదని, 60,61 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమి అనుకూలంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ 60,61 సర్వే నంబర్ల లోని భూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని తాసిల్దార్ సుమన్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జిల్లా క్రీడా అధికారిని బుర్ర సునీత, సర్పంచ్ పూర్ణ చంద్రావు, ఎంపీడీవో రామయ్య, ఎంపీ ఓ రామకృష్ణ, ఆర్ ఐ రాజు, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచులు చింతల శ్వేత సుమన్, తొట్ల లక్ష్మీ ఐలయ్య, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు............

### లీగల్ అడ్వైజర్ గా కన్నయ్య



**నవతెలంగాణ-పాలకుర్తి**

భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలపై సూచనలు ఇచ్చేందుకు ఏర్పాటుచేసిన అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పిఎల్వి లీగల్ అడ్వైజర్గా పాలకుర్తికి చెందిన కనుకుంట్ల కన్నయ్యను జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డిఎల్ఎస్ ఎ ఆంజనేయులు నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని బమ్మెరలో అగ్రి లీగల్ క్లినిక్ను ప్రారంభించారు. డిఎల్ఎస్లో సూపర్ అడ్వ కేట్ మంచాల రవీందర్, డిఎల్ఎస్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బొమ్మలలో అగ్రి లీగల్ క్లినిక్ ప్రారంభించామన్నారు. నియామకానికి సహకరించిన అందరికి కన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు.

### రెండవ విడత గొర్ల పంపిణీ పై అవగాహన

**నవతెలంగాణ - ములుగు**

రెండవ విడత గొర్రెల పంపిణీపై గురువారం ములుగు జిల్లా కేంద్రంలో పశు వైద్యాధికారి డాక్టర్ వనిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.లబ్దిదారులు వారి వాటా ఆన్లైన్ ద్వారా రూ.43వేల750, కుల ధ్రువీకరణ, నామిని ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ పత్రాలను వెంటనే అందించాలని కోరారు. సంఘం అధ్యక్షులు బైకాని సాగర్, భాష బోయిన మాలగాం, బత్తిని ఐలయ్య, బైకాని నటరాజ్, బోయిని రాజు, మాదం ఉమా మహేశ్వరరావు, పేరబోయిన శ్రీధర్, భూష బోయిన రమేష్, బొల్ల రవి, వంగ కొమురయ్య, బైకాని మల్లేష్, సమ్మయ్య, రంజిత్,ఐలోని, శ్రీను, అశోక్, బొంతల రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### 'ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి'

**నవతెలంగాణ - ములుగు**

ఆధునిక జీవన వ్యవస్థలో అంతరించిపోతున్న ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎరుకల నాంచారమ్మ పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి తస్లీమా ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వెంకటాపూర్ మండలం రామంజాపురం గ్రామంలో 800 సంవత్సరాల క్రితం కాకతీయులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయం వెలుగులో లేక కనీసం ఎక్కడ ఉందో తెలియక, దేవాలయం విశిష్టత కనుమరుగవుతుందని అన్నారు. పురాతన దేవాలయల ప్రాముఖ్యతను తెలుసుకుని వాటిని సంరక్షించుకోవాలని తస్లీమా అన్నారు, ఎరుకల నాంచారమ్మ జాతరకు ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఎరుకల నాంచారమ్మ జాతర కమిటీ అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, కమిటీ సభ్యులు గంగయ్య, జేఏసి అధ్యక్షుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్ని వినియోగించుకోవాలి

**నవతెలంగాణ-మంగపేట**

ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుకోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ రైతులను కోరారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల మేలు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల నుండి దాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ డైరెక్టర్ అచ్చ సత్యనారాయణ, సెంటర్ ఇంచార్జ్ దిడ్డి శ్రీను, రాంగాని నరేందర్, నిమ్మగడ్డ ప్రవీణ్, బట్టు నరసింహరావు, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, రైతులు పూజారి వెంకన్న, అచ్చ ముకుందం, దొంగరి నగేష్, పూజారి మహేష్, అచ్చ వెంకన్న, సంతసాని భద్రయ్య, నరెడ్ల పురుషోత్తంలు పాలుగొన్నారు

### కారు ఢీకొని కో ఆప్షన్ సభ్యుడికి గాయాలు

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రంలోని కొత్తపల్లి సమీపంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోటే మియాకు గురువారం అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. చోటే మియా రోడ్డు పక్కన ఒక ఇంటి సమీపంలో మాట్లాడుతుండగా అతి వేగంగా వచ్చిన కారు ఆయనకు ఢీ కొట్టింది. దీంతో ఆయన కాలు విరిగింది. ఆయనను వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

### జిఎస్ఆర్ కోఆప్షన్ పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు యండి చోటేమియాను గురువారం టీ పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చోటే మియాకు మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్లకు సూచించారు.

### అంగన్వాడీల్లో ఘనంగా వార్షికోత్సవం

**నవతెలంగాణ మల్హర్రావు**

మహాదేవ్పూర్ ప్రాజెక్టు సిడిపిఓ రాధిక, మండల సూపర్వైజర్ సరస్వతి ఆదేశాల మేరకు మండలంలోని రుద్రారం, మల్లారం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 3నుంచి 6 సంవత్సరాల చిన్నారులతో విభిన్నమైన వేషధారణ వేయించి ఆటలు, పాటలు, నృత్యాలు చేయించారు. ప్రీస్కూల్ విద్యార్థులకు అభివృద్ధి నివేదికలను అందించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులు మానసిక ఒత్తిడికి గురికాకుండా క్రమశిక్షణతో ఉంటారని చెప్పారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, కిషోర్ బాలికలు,గర్భిణీలకు అనేక సేవలందిస్తున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

### అంగన్ వాడీ కేంద్రాల్లో స్కూల్ డే

**నవతెలంగాణ - స్టేషన్ఘన్పూర్**

మండలకేంద్రంలో అంగన్ వాడీ కేంద్రం 1 గురువారం స్కూల్ డే నిర్వహించారు. ఎంపిటిసి మునిగెల రాజు ఆధ్వర్యంలో స్కూల్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ ప్రాముఖ్యత వివరించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల సమగ్ర వికాసం ప్రగతి పత్రాల్ని అందించారు. ఈ కార్యక్రమంలో వీఓఏ భాగ్యలక్ష్మి, అంగన్ వాడీ టీచర్లు మునిగాల రాణి పాల్గొన్నారు.

### యాదవుల అభివృద్ధికే గొర్రెల పంపిణీ పథకం

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**

యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం ప్రవేశ పెట్టిందని జెడ్పిటిసి జోరుక సదయ్య జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రంగారావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సునీత ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారుల ఎంపిక విధానం,ప్రభుత్వం లబ్దిదారుల భాగస్వామ్యం,రాయితీ తదితర అంశాలపైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శ్రీరాం నాయక్, సూపరింటెండెంట్ సత్యనారాయణ,ఏపిఓ కుమార స్వామి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు,గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### డిఎంహెచ్ఓను కలిసిన గోపా ప్రతినిధులు

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్ను గురువారం గోపా జనగామ శాఖ ప్రతినిధులు కలిసి సన్మానించారు. ఇంతకుముందున్న అధికారి సెలవుపై వెళ్ళడంతో ఆయన స్థానంలో హైదరాబాద్లో పని చేస్తున్న కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డికి చెందిన రవీందర్ గౌడ్ డిఎంఅండ్హెచ్ఓగా బదిలీపై వచ్చారు. గోపా జనగామ జిల్లా అధ్యక్షులు మేకపోతుల అంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ గౌడ్, భైరగోని శ్రీనివాస్ గౌడ్, సుదగాని సంజీవ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మడిపల్లి అయిలయ్య గౌడ్, కార్యదర్శి మాచర్ల చంద్రమౌళి గౌడ్, సభ్యులు రాం నర్సయ్య గౌడ్, మారగోని సిద్దయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల బాధితులను ఆదుకోవాలి

- అదనపు కలెక్టర్ను కోరిన కొమ్మూరి

**నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్**



ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు సర్వ కోల్పోయి బాధితులుగా మిగిలారని, ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్రెడ్డి గురువారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్కు వినతిపత్రం అందజేశారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే దశలో ప్రకృతి సృష్టించిన విధ్వంసం కారణంగా రైతులు దిక్కుతోచకుండా ఉన్నారని, వడగండ్ల వానతో రైతుల కష్టం నేలపాలైన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నష్టపరిహాం అందేలా చూడాలని కోరారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను పరామర్శించడంతో పాటు వెంటనే తగిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ అంటున్నందున రైతును రాజును చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కో ఆర్డినేటర్, సిద్దెంకి మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్ధిరాములు, బొట్ల నర్సింగరావు, జాయ మల్లేశం, సిద్దులు, బన్సీలాల్, గాదె అనిల్, బీరప్ప, బిర్రు సత్యనారయాణ, శాగ శివయ్య, సుంకటి యాదగిరి, శీలం కొండల్, సోషల్ మీడియా కో కన్వీనర్ కరుణాకర్, నరేశ్, మల్లేశ్, బండ ప్రభాకర్, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతివనంలను అధికారుల సందర్శన

**నవతెలంగాణ-మహదేవపూర్**



మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధి ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనంలను గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ సూపర్వైజర్లు శ్రీకాంత్, మల్లేష్ సందర్శించడం జరిగింది. నాటిన మొక్కల పెరుగుదల, పచ్చదనాన్ని డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వనాలను సంరక్షించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలదేనని అన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతికి ఉండేటటు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందితో ప్రతివారం నీటిని పట్టించాలన్నారు. ప్రకృతి వనం సందర్శించే ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే టట్లుగా గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ ఎపిఓ రమేష్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్, బొమ్మపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మత్ ఉన్నారు.

## అంధత్వ నివారణకే కంటి వెలుగు : ఎంపీపీ నాగిరెడ్డి

**నవతెలంగాణ-పాలకుర్తి**



అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెన్నూరులో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పుష్కురి పార్వతి రాజేశ్వరరావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో పేదల కళ్ళలో వెలుగు నింపేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలి పారు. కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుస్కూరి కలింగరావు ఉపసర్పంచ్ల ఫోరం మండల ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు అకారపు ఉపేందర్, నాయకులు దొంతమల్ల గణేష్, సతీష్, వార్డు సభ్యులు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మేడారంలో సందర్శకులపై దాడి.. తీవ్రగాయాలు

- ప్రాణాలకు తెగించి కాపాడిన పోలీసులు

**నవతెలంగాణ -తాడ్వాయి**



మేడారంలో సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, కుదునూరు గ్రామానికి చెందిన కొక్కెర వంశీ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు 26-4-2023(బుధవారం)న దర్శనానికి వచ్చారు. గోవిందరాజుల భవనంలో వంటలు చేసుకుంటుండగా ములుగు, హుస్నాబాద్, కరీంనగర్, సిద్ధిపేట్ ప్రాంతాలకు చెందిన ఆవుల అరుణ్, సంకే సాగర్, భూమా చందు, ఆవుల దేవేందర్, మేకల స్వామి, పంపారి మహేష్, శేషు, ఆరే లోహిత్, చెన్నూరి శివమణి, ఆవుల శ్రీను, యింకా కొంత మంది కలిసి డిజె సౌండ్ ఎక్కువగా పెట్టుకుని కేకలు, అరుపులు, డాన్సులు చేసుకుంటూ పరిసర ప్రాంతాల వ్యక్తులను ఇబ్బందులకు గురి చేశారు. సమీపంలో ఉన్న కొక్కర వంశీ సంబంధించిన వ్యక్తులు డిజె సౌండ్ తక్కువ చేయండని అడగగా వారందరూ సమూహంగా మద్యం మత్తులో ఉండి కర్రలతో, బీరు సీసాలతో, ఇనుప రాడ్లతో దాడి చేశారు. కొక్కెర వంశీ సంబంధించిన వ్యక్తులు, బంధువులన గాయపరిచారు. మహిళలపై కూడా దౌర్జన్యం చేసినారు. సమయం సుమారు రాత్రి 11 గంటల ప్రాంతం కావడంతో వంశీ కుటుంబీకులు, బంధువులు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడ్వాయి అటాచ్డ్ ఎస్ఐ శ్రావన్కుమార్ తన బలగాలతో, తనదైన శైలిలో ఏజెన్సీ అడవి ప్రాంతంలో సుమారు 11:30 రాత్రి సమయంలో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అందులోకి తీసుకొని సదరు దుండగులను అదుపులోనికి తీసుకున్నారు. మధ్యరాత్రి దట్టమైన అడవిలో ప్రాణాలకు తెగించి సంఘటన స్థలానికి చేరుకుని భక్తులను కాపాడినందుకు తాడ్వాయి పోలీసులకు ములుగు జిల్లా పోలీస్ బాస్లు అభినందించారు.



## ఎంపీ బ్రిజ్ భూషణ్శరన్సింగ్ను సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలి

- డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్కుమార్

**నవతెలంగాణ-భూపాలపల్లి**

ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ ని సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. భారత్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బీజేపీ ఎంపీ బ్రిజిభూషణ్ శరన్సింగ్ క్రీడాకారులపై అత్యాచారాలకు పాల్పడుతున్నాడని రెజ్లర్ల్ చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ప్రజా సంఘాల ఆలిండియా కమిటీ పిలుపులో భాగంగా డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.రెజ్లర్ల క్రీడాకారులపై అత్యాచారాలకు పాల్పడుతున్న ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ను కఠినంగా శిక్షించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం అత్యాచారాలకు పాల్పడిన ఎంపీని కాపాడుకోవాలని చూస్తుందని అన్నారు. గత మూడు రోజులుగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు. రెజ్లర్ల సమస్యల పై కేంద్ర ప్రభుత్వం స్పందించి బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్

**నవతెలంగాణ - ములుగు**



ములుగు జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి గఫూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు మండలం జంగాలపల్లి గ్రామ రైతులు ములుగు జాతీయ రహదారి పక్కన ఆరబోసిన ధాన్యం రాశులను రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్ గురువారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు వివిధ రకాల పంటలు రైతులు నష్టపోయారని నష్టపోయిన పంటలను ప్రభుత్వ అధికారులు వెంటనే పరిశీలించి నష్టాన్ని అంచన వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, కళ్ళల్లో అరబోసిన తడిసిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 148 కేంద్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం పెట్టుకున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలను కాపాడుకోవడానికి రైతులకు కావలసినటువంటి వరదాలు సప్లై చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కేంద్రాల వద్ద అకాల వర్షాలకు తడవకుండా ధాన్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రభుత్వమే పరదలు సరఫరా చేసి ఇవ్వాలని అన్నారు.

## స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ పోస్టర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-గణపురం**



బీసీ, ఎస్సీ, ఎస్టీ స్వరాజ స్థాపనకై డాక్టర్ విశారదన్ మహరాజ్ . చేస్తున్న స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ పోస్టర్ గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖండే రవి, మండల అధ్యక్షుడు కోకిల జితేందర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 15, 2022లో నాగర్ కర్నూల్ జిల్లా కల్వ కుర్తిలో ప్రారంభమైన పాదయాత్ర 33 జిల్లాలు 3 వందల మండలాలు 3 వేల గ్రామాల్లో కొనసాగుతూ ఏప్రిల్ 30న పూర్తిచేసుకొని హైదరాబాద్ కాన్సిరాం రణస్థలం సరూర్నగర్ ఇండోర్ స్టేడియం ఓపెన్ గ్రౌండ్స్లో ముగింపు సమావేశం ఉందన్నారు. లక్షలాదిమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల హాజరు కావాలన్నారు. 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికపై డాక్టర్ విశారదన్ మహరాజ్ ప్రకటించబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుర్రి స్వామి, మండల నాయకులు పొనగంటి సతీష్, గాంధీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజపెల్లి విక్రమ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాజు, శ్రీధర్, చిలువేరు ఉదయాకర్, సోన్నాయిల వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగు లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ప్రారంభం

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వైవి గణేష్

**నవతెలంగాణ - ములుగు**

జిల్లా కేంద్రంలోని ప్రగతి కాలనీలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ములుగు బ్రాంచ్ను జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్ రెడ్డిలతోకలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హైదరాబాద్ డిప్యూటీ జోనల్ మేనేజర్ మహ్మద్ షాజీబ్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హైదరాబాద్ జోన్ లో ములుగు జిల్లా కేంద్రం లో 49 వ బ్రాంచ్ గా ప్రారంభించుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దీంతో రాష్ట్రంలో 24 జిల్లాలలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఏర్పడిందని దేశ వ్యాప్తంగా 2200 బ్రాంచ్లు ఏర్పాటు అయినట్లు తెలిపారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎండి, సీఈవో, ఏఎస్ రాజీవ్, ఇప్పటివరకు 4.10 లక్షల కోట్ల రూపాయలగా ఉన్న బిజినెస్ను మునుముందు ఈ వ్యాపారాన్ని మార్చి 2024 నాటికి 5 లక్షల కోట్లకు పెంచాలనే లక్ష్యంగా సంస్థ ముందుకెళుతుందని అన్నారు. బ్యాంక్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర డిప్యూటీ జోనల్ మేనేజర్ మహ్మద్ షాజీబ్, ఎల్డియం రాజ్ కుమార్,బిడిఓ అశోక్ కుమార్ ,ములుగు బ్రాంచ్ మేనేజర్ కె అనూష, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ హరీష్ కుమార్, బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## వెనువెంటనే ధాన్యం తరలించాలి

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. గురువారం మండలం కుందారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారము తేమశాతం చూసి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆన్లైన్ ప్రోక్రూట్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో వివరాలు నమోదు చేయాలన్నారు. మళ్లీ వడగండ్ల వాన రానున్న నేపథ్యంలో కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలు తనిఖీ చేశారు. అనంతరం నేలపోగుల గ్రామంలో నర్సరీ తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు క్రమం తప్పకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిని ఎం రోజా రాణి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీసిఓ కిరణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

- ఐటీడీఏ పీవో అంకిత్

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఐటిడిఎ ద్వారా నిరంతరం ప్రోత్సహిస్తున్నట్లు ఐటీడీఏ పిఓ అంకిత్ తెలిపారు. గురువారం మండలంలోని ముద్దుల గూడెం గ్రామంలో సమ్మక్క సారక్క జే ఎల్ జి సభ్యులకు సెంట్రింగ్ యూనిట్ మంజూరు కాగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద గిరిజనుల అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం ఎంఎస్ఎంఈ పథకాలను మంజూరు చేసిందన్నారు. సమ్మక్క సారక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్కు సెంట్రింగ్ యూనిట్ను మంజూరు చేసిందన్నారు. మొత్తం యూనిట్ ఖర్చు రూ.39.50 లక్షలు, బ్యాంక్ భాగం 30శాతం రూ.11.85 లక్షలు, బెనిఫిషియరీ కాంట్రిబ్యూషన్ పోర్షన్ 10శాతం రూ.3.95 లక్షలు, సబ్సిడీ పోర్షన్ 60శాతం రూ.23.70 లక్షలు ఎంఎస్ఎంఈ కింద సెంట్రింగ్ యూనిట్ ఏర్పాటు కోసం గ్రూప్ సభ్యులకు ఐటీడీఏ ద్వారా విడుదల చేసారన్నారు. సెంట్రింగ్ మెటీరియల్ నిల్వ చేయడానికి షెడ్ ఏర్పాటు కోసం కృషి చేయాలన్నారు. వ్యాపారానికి భవనాల నిర్మాణ సమయంలో వ్యాపారంలో మద్దతు కోసం సంబంధిత గిరిజన సంక్షేమ ఇంజనీర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇర్ప విజయ, ఇర్ప నర్సమ్మ, సూరబాక సుగుణ, వాసం ఈశ్వరమ్మ, సనప సమ్మక్క, వాసం నర్మద పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య

**నవతెలంగాణ -తాడ్వాయి**



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ములుగు జిల్లా వైద్యాధికారి, తాడ్వాయి మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, జనరల్ క్లినిక్, అడ్మినిస్ట్రేషన్, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మాత శిశు సంరక్షణ, ఆరోగ్య విషయాలపై ప్రజలకు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను తెలుసుకున్నారు. కాటాపూర్కు చెందిన అయిలి సాహితీ అనే మహిళ కొన్ని రోజుల క్రితం సిజేరియన్ ఆపరేషన్ అనంతరం పుండు మానకపోతే వారిని పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. అనంతరం పేషెంట్ కు ధైర్యం చెప్పి, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిరంజీవికి తదుపరి వైద్యం గురించి, వైద్యం ఎలా అందించాలో తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్ఓ సూచించారు. గర్భిణీ ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జన్మించిన శిషువులకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి, డిపిఎంఓ సంజీవరావు, స్టాఫ్ నర్స్ ప్రశాంతి, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

**నవతెలంగాణ - కాటారం**



కాటారం మండలం చింతకాని క్లస్టర్ రైతు వేదిక ఆవరణలో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి డి. రమేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజ మాన్య పద్ధతులు, ఉద్యానశాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారికి గాని ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు గాని ఉద్యాన శాఖ అధికారులకు గానీ దరఖాస్తులు అందించాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి , ఉప సర్పంచ్ సంతోష్, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామకోఆర్డినేటర్ శ్రీనివాస్, మండల వ్యవసాయశాఖ అధికారి అధికారి జి. రామకష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధి కే. రాజేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్
3
శుక్రవారం 28 ఏప్రిల్ 2023





## పీఎం శ్రీ స్కూల్‌గా ఎంపికైన మోడల్ స్కూల్

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

మండల పరిధిలోని అమీనాబాద్ మోడల్ స్కూలు పీఎం శ్రీ పథకానికి ఎంపికైనట్లు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సమాచారం అందించినట్లు ప్రిన్సిపాల్ ఎస్వీ.ప్రసన్నలక్ష్మి గురువారం తెలిపారు. దేశవ్యాప్తంగా 14వేల పాఠశాలల్లో వరంగల్ జిల్లా నుండి అమీనాబాద్ మోడల్ స్కూలు ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలకు మెరుగైన సౌకర్యాలు వ్యక్తిగత ల్యాబ్‌లతో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలలు సకల సౌకర్యాలు అంతర్జాతీయస్థాయిలో విద్యనందిస్తాయని తమ వెబ్‌సైట్లో పేర్కొన్నారన్నారు. రూ.2 కోట్ల నుండి రూ.3 కోట్ల నిధులతో పాఠశాల వసతులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ ఎంపిక సహకరించిన ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

## స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి : ఎస్ఐ

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

యువత ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఏనుమాముల ఎస్సై పోగుల శ్రీకాంత్ అన్నారు. గు రువారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో శ్రీలక్ష్మీ టెంట్ హౌస్, లైటిం గ్ అండ్ డెకరేషన్ పాండాల షాపును స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్యతో కలిసి ఎస్సై శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం షాప్ యజమాని ములుక శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో 14వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

### వరంగల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు




**నవతెలంగాణ-వరంగల్**

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని వరంగల్ జిల్లా జూనియర్ కార్యదర్శుల అధ్యక్షుడు కృష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన ఉద్దేశం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా నోటిఫికేషన్ లో ఇచ్చిన విధంగా గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేసి ఈ నాలుగు సంవత్సరాల ప్రో బేషనరి కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలి, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా జూనియర్ పంచా యతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించి వారు, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరిన తేదీ నుండి సర్వీస్‌కాలంగా పరిగణిస్తూ రెగ్యులర్ చేయాలని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి, వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్‌చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా తమ సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని ఏప్రిల్ 13న సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె నోటీస్ గడువు ముగుస్తున్నందున గురువారం సాయంత్రం వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీరానిపక్షంలో రేపటినుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామని ఈ ర్యాలీ ద్వారా మేము ప్రభుత్వా నికి తెలియజేస్తున్నామని ఈ నాలుగేళ్లలో ఎన్నో కష్టనష్టాలకోర్చి ప్రభుత్వ విధానాలను అధికారుల సహాయంతో గ్రామాల్లో సక్రమంగా అమలుజరిగేలా చూసి గ్రామాల్లో ఈరోజు దేశంలోనే ఉత్తమ గ్రామాలుగా తెలంగాణ నుంచి అవార్డులు అందుకోవడానికి కారణమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వినోద్, దేవేందర్, మురళీకష్ణ, పృథ్వీరాజ్, ట్రెజరర్ సుమన్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా సర్వే చేయాలి : కాంగ్రెస్



**నవతెలంగాణ-శాయంపేట**

మండల పరిధిలోని గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు భారీ మొత్తంలో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని, పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు నిష్పక్షపాతంగా సర్వేచేసి అర్హులైన రైతులకు పరిహారం అందేలా చూడాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు కేవలం మొక్కజొన్న పంటలను మాత్రమే పరిశీలిస్తూ, నామమాత్రంగా సర్వే చేస్తూ నష్టపోయిన వరి పంటను సర్వే చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇదే విషయమై అధికారులను ప్రశ్నిస్తే కుంటిసాకులు చెబుతున్నారన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులను పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారి అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సెలవుపై వెళ్లడం, గండ్ర దంపతులు కూడా పంట నష్టంపై అధికారులతో సమీక్ష చేయకపోవడం వీడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంట నష్టం పై సమగ్ర సర్వే చేపట్టి ఎకరాకు 20వేల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మాదిరెడ్డి ప్రపంచరెడ్డి, ఎండి.రఫీ, మారేపల్లి రాజు, కట్టయ్య పాల్గొన్నారు.

## మహాధర్నాను జయప్రదం చేయాలి



**నవతెలంగాణ-సంగెం**

మండలంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుపాకి రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ మేడే ఉత్సవాలను ప్రతి గ్రామంలో ప్రతి కార్మికుడు జరపాలని జెండా కార్యక్రమంలో ర్యాలీ తీయాలని హమాలి కార్మికులను వెల్ఫేర్‌బోర్డులో చేర్పించాలని ఈనెల 29న జరిగే మహాధర్నాలో హమాలీ కార్మికులందరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం గ్రామ అధ్యక్షులు చిర్ర శోభన్ బాబు, మండల గౌరవ అధ్యక్షులు పోలబోయిన శ్రీనివాస్,హమాలీ సంఘం అధ్యక్షులు గుల్లపల్లి కుమారస్వామి,సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు బాలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**నవతెలంగాణ-పరకాల**

ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను గురువారం ఎమ్మెల్యే క్యాంపుకా ర్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశం మేరకు వేడుకలను టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 2001లో బిఆర్ఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరి చేత ఏర్పడి నేటికీ 22 సంవత్సరాలు కాలంలో లక్షల మందితో సభ్యత్వాన్ని కలిగి ఉండి దేశ చరిత్ర తిరిగేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అన్నారు .రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎందరో తెలంగాణ వీరులు అమరులైనారని ఈ సందర్భంగా వారికి సంతాపాన్ని తెలియజేశారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రజలు బి ఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో భారీ విజయంతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకట్ , రాజేందర్ రెడ్డి, పంచగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సంపత్ ,రాజు ,రాము ,మొగిలి, ఉమాదేవి రఘుపతి గౌడ్ ,నాయకులు సదానందం గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండిపై నుండి కిందపడి వ్యక్తి మృతి

**నవతెలంగాణ-కమలాపూర్**

ప్రమాదవశాత్తు ఎడ్ల బండిపై నుండి కిందపడి మృతి చెందినట్లు ఎస్సై చరణ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ చీరే సురేష్ (30) తన భార్య చీరే ఉమతో కలిసి వంగపల్లి గ్రామ వ్యవసాయ భూమిలో పనుల నిమిత్తం వారి ఎడ్లబండిపై ఈనెల 24న ఉదయం 9 గంటల సమయంలో పొలానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు సురేష్ ఎడ్ల బండిపై నుండి ప్రమాదవశాత్తు కింద పడడంతో ఉమ కేకలు వేయడంతో సమీపంలోని ఉన్న నకీర్త రఘుపతి పరిగెత్తుకుంటూ వచ్చి తనకారులో హనుమకొండకు చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చరణ్ తెలిపారు.

## మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి




**నవతెలంగాణ-చెన్నారావుపేట**

కార్మికుల హక్కుల రక్షణకై పెట్టుబడిదారి విధానాన్ని అంతం చేయాలని, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి గుంపల్లి మునిశ్వర్, జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి అక్కపెల్లి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని 137 వ మేడే దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ప్రపంచ కార్మికుల ఏకం కండి అని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంఖ్యలు తప్ప ,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పెట్టుబడుదారుల పాలను అంతం చేయాలని కొన్ని డిమాండ్లతో కూడిన కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి సాంబయ్య, హమాలి సంఘం అధ్యక్షుడు ఎదురుబోయిన సాంబయ్య, సభ్యులు లక్క కుమార్ స్వామి, పిట్టల సుధాకర్, చీర బోయిన మల్లయ్య, ఓర్సు రాజేందర్, చెరిపెల్లి స్వామి, సుంకర సతీష్, మైదంమ హేందర్,జన్ను సమ్మయ్య పాల్గొన్నారు.

# ఉత్తర యుద్ధానికి మంత్రి కేటీఆర్ మద్దతు

## కేంద్రానికి కనువిప్పు కలిగేలా రాష్ట్రమంతా కొనసాగిస్తామని వెల్లడి




**నవతెలంగాణ-నర్సంపేట**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఉత్తర యుద్ధానికి రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు ప్రకటించారు. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు ముందు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో కలిసి కేటీఆర్‌ను కలుసుకున్నారు. ఉత్తరయుద్ధం చేపట్టడం పట్ల 'వెరీగుడ్ ఎమ్మెల్యే పెద్ది' అంటూ కేటీఆర్ అభినందించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై చేపట్టిన ఉత్తరయుద్ధం అద్భుతమైన కార్యక్రమని ప్రశంసించారు. ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల కూలీలకు పనిదినాలు యేడాదంతా దొరకడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించగా నేటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. మోడీ ప్రభుత్వం కూలీలకు, రైతులకు వ్యతిరేకమని మరోసారి రుజువైందన్నారు. ఈ అంశంపై ప్రజల్లో విస్తృత ప్రచారం ద్వారా మద్దతు కూడగట్టి కేంద్రంపై నిరసన తెలియజేయడంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సఫలీకృతుడైయ్యాడని ప్రశంసించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తరయుద్ధం చేపట్టి కేంద్రానికి కనువిప్పు కలిగేలా కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఉత్తరయుద్ధానికి మద్దతుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పోస్టు కార్డుపై సంతకం చేశారు.

ఈ సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర నాయకత్వం పోస్టు కార్డులపై సంతకాలు చేసి మద్దతు ప్రకటించారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# చలివాగు ప్రాజెక్టు మరమ్మతుకు రూ.10.21 కోట్లు మంజూరు



**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని జోగంపల్లి శివారులోని మధ్యతర హా చలివాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక చొరవతో రూ.10.21కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం ఎంపీపీ విలేకరులతో మాట్లాడుతూ చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తు పనులకు గతంలో రూ.3.94 కోట్ల నిధులు విడుదల చేయగా నిధులు సరిపోవని, చెరువు కట్ట, పూడికతీత, తూము, కాలువల మరమ్మత్తులతో పాటు సమగ్ర మరమ్మత్తుల కోసం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ప్రత్యేక చొరవతో రూ.10.21కోట్ల నిధులు విడుదల చేయించడమేకాక, అతి త్వరలో టెండర్లు పూర్తిచేయించి పనులు చేయించనున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు నుండి శాయంపేట వరకు చేపడుతున్న రోడ్డువిస్తరణ పనులలో శాయంపేటలో విద్యుత్ స్తంభాలు తొలగింపునకు గ్రామపంచాయతీ నుండి రూ.6,45,000 విద్యుత్ శాఖకు చెల్లించినప్పటికీ, విద్యుత్ స్తంభాల తొలగింపు చేపట్టక పోవడంతో జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి ఎన్పీడీసీఎల్ సీఎండి తో మాట్లాడారని అతిత్వరలో విద్యుత్ పోల్స్ షిఫ్టింగ్ కాగానే రోడ్డుపనులు ప్రారంభమవుతాయని తెలిపారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వడానికి ఎమ్మెల్యే కలెక్టర్‌తో మాట్లాడారని, అర్హులకు ఇళ్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. శాయంపేట నుండి బీసీకాలనీ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడానికి జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి తన నిధుల నుండి 20 లక్షల కేటాయించారని, మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలు జమ చేసి, అత్యవసరమైతే తన సిడిఎఫ్ నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే తెలియజేశారన్నారు. శాయంపేట మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి, రోల్ మోడల్ మండలంగా తీర్చిదిద్దడానికి గండ్ర దంపతులు ప్రత్యేక చొరవచూపిస్తూ, శాశ్వత సమస్యల పరిష్కార దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారని అభివద్ధికి నిధులు కేటాయించినందుకు గండ్ర దంపతులకు ఎంపీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతలక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్‌చైర్మన్ మారపల్లి నందం, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, రాజేందర్, మోహన్, పాపయ్య, కరణ్‌బాబు, కిష్టయ్య, గణేష్, శంకరాచారి, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో లబ్ధికోసమే పాలక పార్టీల రాజకీయ నాటకాలు

## ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**నవతెలంగాణ-మట్టెవాడ**

ప్రజా సమస్యల పరిష్కారం విస్మరించి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు పాలక పార్టీలు వివిధ కార్యక్రమాల పేరుతో డ్రామాలాడుతున్నాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే ఏకైక మార్గం అన్నారు. బుధవారం ఎంసీపీఐ (యు) రాష్ట్ర కమిటీ సమావేశం కామ్రేడ్ నీలరవీందర్ అధ్యక్షతన అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసనల్లో నడుస్తున్న మోడీప్రభుత్వం శాస్త్రీయ ఆలోచన విధానాన్ని లేకుండా చేసేందుకు విద్యార్థుల్లో మనువాదాన్ని ఎక్కించేందుకు పాఠ్యాంశాల్లో ఉన్న హేతుబద్ధమైన డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగించడం ఆందోళనకరమన్నారు. మరోవైపు లౌకికత్వాన్ని ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ నియంతత పద్ధతుల్లో ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతూ మతోన్మాద విధానాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకేదేశం ఒకే పార్టీ ఒకే విధానమంటూ వ్యక్తి స్వేచ్ఛనుహరిస్తున్నారన్నారు. పైగా వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందేందుకు మతప్రాంత విభేదాలను సృష్టిస్తూ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సైతం నియంతత్వ పోకడలతో ఎన్నికల లబ్ధికే కృషి చేస్తుందని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యం తప్ప మరో మార్గం లేదన్నారు. పార్టీ స్థానిక కమిటీలు ఎక్కడికక్కడ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య వస్కుల మట్టయ్య ఎన్ రెడ్డి హంసారెడ్డి తుకారాం నాయక్ కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు మైదంశెట్టి రమేష్ వస్కుల సైదమ్మ కంచ వెంకన్న నర్ర ప్రతాప్ నాగేల్లి కొమురయ్య కర్ర రాజిరెడ్డి కుసుంబ బాబురావు వంగల రాగసుధ, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, మేర్గు మురళి, వస్కుల గోపి, కనకం సంధ్య, గాదె మల్లేష్, వనపర్తి వెంకటయ్య, వివిధ జిల్లాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక బీఆర్ఎస్

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్



**నవతెలంగాణ-రాయపర్తి**

తెలంగాణ అస్థిత్వాన్నికి ప్రతీక బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద పూల మాలలువేసి అమరవీరులకు నివాళులర్పించారు. తదుపరి ఉద్యమకారుడు పనికర మల్లయ్యకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వరాష్ట్ర సాధన కోసం గులాబీ దళం ఉద్యమ ఊపిరిపోసుకుంది అన్నారు. కలలు కన్న ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేసుకుని చరిత్ర సృష్టించింది అని పేర్కొన్నారు. కలలు కనడం కాదు సాకారం చేసుకోవడం తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. ఆ గుణమే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేలా చేసిందని ఏ పార్టీ టచ్ చేయలేని లెవల్‌లో బిఆర్ఎస్‌ను నిలబెట్టింది మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు మరో కలను సాకారం చేసుకునేందుకు జాతీయ రాజకీయాల్లోకి ఎంటర్ అయ్యారు అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా జాతీయపార్టీగా రూపాంతరం చెందింది అని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే ధ్యేయంగా పురుడుపోసుకున్న టీఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్‌గా మారింది అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్ రెడ్డి, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రామ్ చందర్, మహబూబ్ నగర్ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరి రెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ నాయకులు మచ్చ సత్యం, బిఆర్ఎస్వీ అధ్యక్షుడు సత్తురి నాగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, బండి లింగన్న, కాసారబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కేతపాక సునితారాజు అన్నారు. మండలంలోని నాగారం, పెంబర్తి, గంటూర్‌పల్లి, జయగిరి గ్రామాలలో ఐకేపీ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కేతపాక సునీత రాజు, జెడ్పీటీసీ సునితప్రసాద్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ అంచూరీ విజయ్, మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనికుమార్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైతుకూ అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులు దళారుల వద్ద మోసపోకుండా ఉంటుందన్నారు. ప్రతి రాతుకు లబ్ధి చేకూరేలా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ రామకష్ణ, ఏపీఎం ఆకుల ప్రభాకర్, ఏఓ అనురాధ, ఏఈఓ సంధ్యారాణి, సీసీలు అరుణ, జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, హేమలత, సర్పంచులు అరుణ్, తిరుపతమ్మ, పూల, సుమలత, సక్కుబాయి, ఉమ, రైతులు కోమురారెడ్డి, రాజిరెడ్డి, సాంబయ్య, కిరణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, స, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క స్వైరవిహారం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండ రెడ్డికాలనీలో పిచ్చికుక్క 20 మందిపై దాడి చేయడంతో పలువురికి తీవ్రగాయాలుకాగా ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కుక్కల స్వైరవిహారంతో కాలనీవాసులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గాయపడిన వారిలో చిన్న పిల్లలు, మహిళలు, పెద్దవాళ్ళు ఉన్నారు. మున్సిపల్ అధికారులు తగుచర్యలు తీసుకుని కుక్కలబెడద లేకుండా చూడాలని కోరుతున్నారు.



**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి తోట రాధిక W/o. శ్రీనివాస్ రావు, R/o. H.No.18-7-215, తోట్లవాడ, కరీమాబాద్, వరంగల్ సిటీ & జిల్లా గారికి కరీమాబాద్, వరంగల్ పట్టణం & జిల్లా పరిధిలో గల ఇంటి నెం. 18-7-215/2 (New), 18-7-215 (Old) విస్తీర్ణం 147.20 చ॥గజములు గల ఆస్తిపై సర్వహక్కులు పార్టీషన్ (విభజన) దస్తావేజు నెం. 545/2021 ద్వారా పొందియున్నారు. మరియు ఇట్టి ఆస్తిపై Tata Capital Housing Finance Ltd. Warangal Branch నుండి ఋణము పొందదలిచారు. కావున ఎవరికైనా ఇట్టి ఆస్తిపై ఎటువంటి అభ్యంతరములు ఉన్న కింది అడ్రస్‌లో 7 (ఏడు) రోజులలో తెలియ జేయుగలరు. లేనిచో ఎటువంటి అభ్యంతరములు లేవని భావించ బడును.

**T. SAYANNA, Advocate**
**H.No. 2-11-297,**
**Vidyaranayapuri, Hanamkonda,**
**Cell : 9440536898**

## నిట్ వరంగల్ డైరెక్టర్‌గా బిద్యాధర్ సుబుది



**నవతెలంగాణ-కాజీపేట**

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నూతన డైరెక్టర్ గా ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణరావు మరొక ప్రాంతానికి బదిలీ అవ్వగా ఐఐటి గోవా నందు విధులునిర్వహిస్తున్న బిధ్యాధర్ సుబుది నిట్ వరంగల్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. రిజిస్టర్ గోవర్ధన్‌రావు, ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఐఐటి గోవాలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేసారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డైరెక్టర్ మాట్లాడుతూ నిట్ వరంగల్‌ను మొదటి ఎంపిక క్యాంపస్‌గా మార్చడానికి అధ్యాపకులు, విద్యార్థుల సహాయంతో పరిశోధన, ఆవిష్కరణలను మెరుగుపరచడం లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించే, జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా, మల్టీడిసిప్లినరీ కోర్సులను అందించే పరిశోధనలపై ఎన్ఐటీ వరంగల్ దృష్టిసారించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఎన్ఐటీ వరంగల్‌ను దేశంలోనే అత్యుత్తమ పరిశోధనా సహకారాలు అందించాలనేది తన ఆకాంక్ష అని, ఎన్ఐటీ వరంగల్‌ను దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామన్నారు. గతంలో తాను ఐఐటి గోవాలో ప్రొఫెసర్‌గా చేరడానికి ముందు 13 ఏళ్ల నిట్ రూర్కెలాలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా, బ్యాంకాక్, కెనడాలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పని చేసానన్నారు. నిట్ రూర్కెలాలో బీటెక్, ఐఐటీ ఢిల్లీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంటెక్ పూర్తి చేశానన్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయం నుండి కంట్రోల్ సిస్టమ్స్ విభాగంలో పీహెచ్‌డీ, ఎన్‌యుఎస్ సింగపూర్ నుండి పోస్ట్ డాక్టోరల్ ఫెలోను అభ్యసించినట్టు తెలిపారు. 2013లో సమంత చంద్ర శేఖర్ అవార్డు, నిట్ రూర్కెలా అలుమ్ని అవార్డు రీసెర్చ్ 2019, న్యూటన్ ఫెలోషిప్, రాయల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ యుకే లభించాయని అన్నారు.

## రహదారుల తొలగింపుతో ప్రజల ఇబ్బందులు



**నవతెలంగాణ-శాయంపేట**

మండల పరిధిలోని గ్రామాల్లో కొత్త బీటీ రోడ్లు మంజూరు కాగా ఉన్న పాత రోడ్లను తొలగిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాందారిపేట, శాయంపేట నుండి జోగంపల్లి, కాట్రపల్లి గ్రామాలకు కొత్త బీటీరోడ్లు మంజూరు కాగా టెండర్ తగ్గించుకున్న సంబంధిత కాంట్రాక్టర్లు మంచిగా ఉన్న పాత రోడ్లను తొలగిస్తున్నారు. కాట్రపల్లి నూతన బిటీ రోడ్డు నిర్మాణం కోసం పాతరోడ్డు తొలగించడంతో ఆర్టీసీ బస్సు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులను గ్రామ శివారులోనే దింపివేయడంతో వద్దులు అపసోపాలు పడుతూ కాలినడకన వెళ్తుండడం గురువారం నవతెలంగాణ క్లిక్ మన్పించింది. మంచిగా ఉన్న రోడ్లను తొలగిస్తున్నారని, అద్వాన స్థితిలో ఉన్న రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేయాలని ప్రజలు మండిపడుతున్నారు. ఆర్టీసీ బస్సు కూడా రివర్స్ చేసుకునే పరిస్థితి లేక నూర్జహాన్‌పల్లి వరకు రివర్స్‌లో వచ్చి వెళ్ళిపోయింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను గుర్తించి, కొత్త బిటీ రోడ్లు మంజూరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణీ



**నవతెలంగాణ-దామెర**

మండలంలోని ఓగులాపూర్‌లో గత 2021 జనవరిలో కురిసిన వడగండ్ల వర్షానికి పలుపంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దామెర ఎంపీపీ కాగితాల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండటం రైతుల అదష్టమని అన్నారు .రైతులు విత్తనం విత్తినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు రైతులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. కల్తీ విత్తనాలు లేకుండా చూడటం సకాలంలో ఎరువులు అందించడం పంట పెట్టుబడి కింద రైతుబంధును అందించడం రైతులకు ఉచిత విద్యుత్ అందించడం సకాలంలో కాళేశ్వరం నీటిని అందించడం రైతులు పండించిన పంటను సరసమైన ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయుటం ఒకవేళ ప్రకతి వలన పంటలకు నష్టం జరిగితే నష్టపరిహారాన్ని కూడా ప్రభుత్వమే ఇవ్వడం అన్ని విధాలుగా రైతులఅభివద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తుందని అన్నారు. ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వము దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేదని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో రైతులకు నష్టపరి హారం ఇవ్వడం జరుగుతుందని రైతుల అభివద్ధికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీ అలీ, పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, దాడి మల్లయ్య, పున్నం సంపత్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కేతిపల్లి రాజిరెడ్డి, ఏఈఓ ,ఏఓశ్రీనివాస్ ,ఉప సర్పంచ్ కుమార్ స్వామి, రాధాకష్ణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL.**
**O.S.NO. 87 OF 2018**

Between:-
Botike Sanjeeva ...Plaintiff
And
Kenneth Noel & Others ....Defendants

**NOTICE**

To:
D.1: Kenneth Noel S/o late Nelson Benjamin, Age 53 years, Occu: Business, R/o Fathima Nagar, Near: Andhra Bank, Kazipet, Hanamkonda Dist., C/o Kasam Eashwaraiah, National High School, Kashi bugga, Warangal Dist.,
D.2: John David Benjamin S/o late Nelson Benjamin, Age 48 years , Occu: Business, R/o Fathima Nagar, Near: Andhra Bank, Kazipet, Hanamkonda Dist., C/o Kasam Eashwaraiah, National High School, Kashi bugga, Warangal Dist.,

Please take notice that the Plaintiff filed the above suit for perpetual injunction against the Defendants in respect of the suit schedule property, the above suit is posted on 13-06-2023 for appearance of Defendants 1 and 2 and you are hereby required to appear before the above said Hon'ble Court at 10-30 AM in person or through an Advocate and if you fails to appear the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON' BLE COURT//
**G. MURALI KRISHNA RAO**
**Advocate for Plaintiff,**
**Hanamkonda**

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL.**
**I.A.NO. 79 OF 2018**
**IN O.S.NO. 87 OF 2018**

Between:-
Botike Sanjeeva ...Petitioner/Plaintiff
And
Kenneth Noel & Others ....Respondents/Defendants

To:
R.1: Kenneth Noel, S/o late Nelson Benjamin, Age 53 years Occu: Business, R/o Fathima Nagar, Near: Andhra Bank, Kazipet, Hanamkonda Dist., C/o Kasam Eashwaraiah, National High School, Kashi bugga, Warangal Dist.,
R.2: John David Benjamin S/o late Nelson Benjamin Age 48 years Occu: Business, R/o Fathima Nagar, Near: Andhra Bank, Kazipet, Hanamkonda Dist., C/o Kasam Eashwaraiah, National High School, Kashibugga, Warangal Dist.,

Please take notice that the Petitioner/Plaintiff filed the above suit for perpetual injunction against the Respondents/Defendants in respect of the suit schedule property, the above I.A. is posted on 13-06-2023 for appearance of Respondents 1 and 2 and you are hereby required to appear before the above said Hon'ble Court at 10-30 AM in person or through an Advocate and if you fails to appear the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON' BLE COURT//
**G. MURALI KRISHNA RAO**
**Advocate for Plaintiff,**
**Hanamkonda**

## గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు, మండల పరిధి లోని గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మండలం లోని ఇర్సులాపురం, కొత్తపేట, గంధంపల్లి, వెంకట్రాంపురం, బాలాజీపేట, సింగారం తదితర గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 22 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాకేష్, ప్రధాన కార్యదర్శి సంకపెల్లి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాసమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.









## ఇంచార్జి తహశీల్దార్‌గా సాంబశివుడు

### ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం తహసిల్దార్‌గా డిటి పులి సాంబశివుడును ఫుల్ అడిషనల్ తహసిల్దార్‌గా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశా లు జారీ చేశారు. ఈ మేరకు గురువారం డిటి సాంబశివుడు ఇన్చార్జి తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. కేసముద్రం తహసిల్దార్ ఎండి ఫరీదుద్దీన్ ఈనెల 19న గుండెపోటుతో మతిచెందారు. దీనితో ఖాళీ ఏర్పడ్డ తహసిల్దార్ పోస్టులో డిటి సాంబశివుడుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-దంతాలపల్లి

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు గున్నేపల్లి లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారన్నారు. రైతుబంధు రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ , తో పాటు చెక్ డాములు నిర్మాణం వంటి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మొదటి రకం వరి ధాన్యానికి క్వింటాకి రూ 2060, రెండవ రకనికి రూ 2040, ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, సర్పంచ్ సుస్మిత రవి, ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, కిషోర్ , సివో తండ వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో మొక్కజొన్న 17.37 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో ప్రధానంగా మొక్కజొన్న సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మొక్కజొన్న క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.1962 మొక్కజొన్న కొనుగోలు చేయడానికి, కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గిరిజన మరియు స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ లకు మండల రైతుల తరపున కతజ్ఞతలు తెలియజేశారు. బయ్యారం సొసైటీ పరిధిలోని మొక్కజొన్న కొనుగోలు సెంటర్లు మే 2 తేదీన ప్రారంభించడం జరుగుతుందని, కావున రైతులందరు తమ పంటను భద్రపరచుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బొద్దుగొండ ,గూడూరు, అయోధ్యపురం నాయకపల్లి, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల పరిషత్ అధ్యక్షురాలు సుజాత మోతీలాల్ వేరువేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీకో-ఆప్షన్ నెంబరు ఎండి.కాసిం, తహశీల్దార్ అశోక్‌కుమార్ ఎంపీడీవో రోజారాణి, ఐకెపి ఏపీఎం రవీందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్ రావు గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్ సీసీలు పాల్గొన్నారు.

## మే డేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ అన్నారు. గురువారం జరిగిన మేడే పోస్టర్ ఆవిష్కరణకు ఏరియా కమిటీ అధ్యక్షులు బట్ట మేకల రాజు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా శ్రీధర్ హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఎర్రజెండాగా పోరాటంలో భాగస్వామ్యం కావాలని నినదిస్తూ తమ ఎర్రటి రక్తంతో ఎరుపు జెండాను సృష్టించి అందించిన రోజు మేడే అని ఈ మేడే ద్వారా అనేక హక్కులే కాకుండా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించినటువంటి రోజు దీన్ని చికాకు అమరవీరుల స్మతి గుర్తుగా అమరవీరుల వారోత్సవ సభలుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిట్ట గడుపుల వెంకన్న, కాసు సూరయ్య, యాకూబ్ పాషా, సీట్ల సంజీవ, గుండెల సురేష్, యాకయ్య, దూడపాక కష్ణ, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

నవతెలంగాణ-దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో ఒకరు మతి చెందినట్లు ఎస్సై మంగిలాల్ చెప్పారు.మండల కేంద్రనికి చెందిన కొండ్రెడ్డి అశోక్ రెడ్డి (45)బుధవారం రాత్రి చిత్తుకుంటలో చేపల వేటకువెళ్లాడని ఈ క్రమంలో నీటిలో మునిగి మతి చెందాడు. తల్లి వెంకట నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వివోఏల సమ్మెకు సర్పంచ్‌ల సంఘీభావం

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలో ఐకెపీ వివోఏల 11వ రోజు గురువారం సమ్మెకు మండల సర్పంచులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా, ప్రతి నెల వేతనాలు వివోఏల, వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని, వివోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని, వివోఏల పైన మహిళా సంఘాలు ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్.హెచ్.జి లకు, వి.ఎల్.ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలని, ఎస్.హెచ్.జిల, విఏ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు చింత వెంకటరమణ, పట్టం స్వరూప, బిజ్జ స్వరూప శ్రీరాములు, చింత సుభద్ర ప్రసాద్, కారం భాస్కర్, పూసం మనీ రమేష్, వేప రామకష్ణ, కల్తీ కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు :** మండలం ఐకెపి వివో ఏ లు చేపడుతున్న నిర్వాదిక సమ్మె గురువారం నాటికి 11వ రోజుకు చేరింది నిరసన కార్యక్రమంలో భాగంగా వీఎవోలు మోకాళ్ళ పై నడుస్తూ నిరసన వ్యక్తం చేశారు మీద సమ్మె సమ్మె శిబిరాన్ని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార ప్రసాద్ సంఘీభావం తెలిపారు ఈ శిబిరంలో గూడూరు మండల వివో ఏల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత , కార్యదర్శి నానబాల పురుషోత్తం , మరియు క్లస్టర్ బాధ్యులు ఏ కళ్యాణ్ , కే లక్ష్మయ్య , సుగుణ , మల్లేష్ వెంకటలక్ష్మి , వి రాజు, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర

సగర (ఉప్పర) కుల దైవమైన శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సగరసంఘం మండల అధ్యక్షుడు దుంపల వేణుసాగర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. మహనీయులను స్మరించుకోవడం ద్వారా ప్రేరణ లభించి సమాజం సంస్కరించబడుతుందనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, నాయకులు కూతురు రోశయ్య, కూతురు బుచ్చయ్య, చిన్న వెంకటరాములు, క్రిష్ణయ్య, దేవయ్యయ, ఉప్పలయ్య, వెంకన్న, సతీష్, నరేష్, క్రాంతి, సందీప్, ప్రవీణ్, శ్రీనాథ్, వెంకటమ్మ, సులోచన, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులపై పన్నుల భారాన్ని మోపవద్దు



### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

### మున్సిపల్ కార్యాలయం ముందు చిరువ్యాపారుల ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

రోజంతా వీధుల్లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే స్ట్రీట్ వెండర్లపై మోపిన రూ.3600 రూపాయల పన్నుల భారాన్ని వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, స్ట్రీట్ వెండర్స్ యూనియన్ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు స్ట్రీట్ వెండర్లు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమీషనర్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ధర్నానుద్దేశించి వారు ప్రసంగిస్తూ రోజంతా వీధుల్లో వ్యాపారం చేసిన సరైన గిరాకీ లేక ఆర్థికంగా పలు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరువ్యాపారాలు నిర్వహించుకొనుటకు పెట్టుబడులకు డబ్బులు లేక అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వం స్పందించి స్ట్రీట్ వెండర్లకి వడ్డీ లేని రుణం ఒక లక్ష రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్ట్రీట్ వెండర్లందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

గుర్తింపుకార్డులు ఇవ్వాలని, మున్సిపల్, పోలీస్ అధికారుల వేదింపులు మానుకోవాలని కోరారు. సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, నాయకులు తోట శ్రీను స్ట్రీట్ వెండర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పులిగుజ్జు వెంకన్న, తోట పుష్ప నాయకులు కొమ్ము శ్రీను, నిర్మల, లక్ష్మీనారాయణ, రామకష్ణ, రాజు, బాలు, విజయ, ప్రియాంక, ఉమ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే అంబేద్కర్‌ల ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

### బిసి కుల గణన , సామాజిక న్యాయ సాధనకై జన జాతర సభ

### చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట కన్వీనర్ ఎంవీ రమణ



నవతెలంగాణ-మహబూబాబాద్

భారతదేశ సామాజిక విప్లవానికి సారదులుగా నిలిచిన మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల లక్ష్యాలను ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా మనువాద పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా హరించబడుతున్న రాజ్యాంగ హక్కులను రక్షించుకోవడానికి ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో జరుగు పూలే అంబేద్కర్ జన జాతం నిర్వహిస్తున్నట్లు ఈ జాతరలో ప్రజలు వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటి రాష్ట్ర కన్వీనర్ ఎం వి రమణ పిలుపునిచ్చారు. గురువారం మానుకోట పట్టణంలో సామాజిక సంఘాల నాయకులు దుడ్డేల రామ్మూర్తి, బొల్లం అశోక్, గౌని వెంకన్న, పిట్టల వెంకన్న, అంగోతు వెంకన్న, బూరుగుల లక్ష్మణ్ ల అధ్యక్షతన పూలే అంబేద్కర్ జన జాతర సభ జరిగింది.

ఈ జాతరకు ముఖ్యఅతిథిగా రమణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి దోహదం చేస్తున్నాయన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు. బీసీ ప్రధాని అని గప్పాలు కొట్టిన బిజెపి నేతలు ఎందుకు బీసీ కుల గణన చేపట్టడం లేదని ఆయన విమర్శించారు. బీజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు మహిళలపై 300రేట్లు దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు పెరిగాయన్నారు. మనువాద ఎజెండాతో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పరిపాలన చేస్తున్న బిజెపి మనువాద కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలపై పెనుబారాలు మోపుతుందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం రాజకీయాలకతీతంగా ఐక్య ఉద్యమం చేపడుతామన్నారు. సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు మేధావులు హైదరాబాద్ లో జరిగే ముగింపు సభ పూలే అంబేద్కర్ జన జాతరలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్యా నాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి నీరుడు సామెల్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్ , భీమా నాయక్, గీత పనివార్ల సంఘం జిల్లా నాయకులు దొంతు రామ్మూర్తి, ప్రముఖ వాగేకారులు రచయిత కొమిరే వెంకన్న, బండ వెంకన్నకందుల ప్రేమ్ కుమార్, రాజ్యలక్ష్మి, యనమాల కిరణ్ కుమార్ , పయ్యావుల మల్లయ్య, యమగాని వెంకన్న, దుగ్గి లక్ష్మీనారాయణ, హరి నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్య ప్రకాష్,మధు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా సంక్షేమంలో తెలంగాణా దేశానికే ఆదర్శం



### మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ప్రభుత్వం మహిళల సంరక్షణకు పెద్దపీట వేస్తోందని, తెలంగాణలో అమలు చేస్తున్న మహిళ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మరిపెడ మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ అన్నారు. గురువారం ఆమె మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతకు వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ కిట్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలు గర్బిణిగా ఉన్నప్పటి నుంచే అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తోందన్నారు. అనంతరం వారి ప్రసవాలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సుఖ ప్రసవాలను ప్రోత్సహిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. అదే విధంగా ఆడ పిల్ల పుడితే వారికి 13వేల రూపాయలు, మగ బిడ్డ పుడితే 12వేల రూపాయలు అందించటమే కాకుండా, నవజాత శిశువు సంరక్షణకు 13రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆరెస్ ప్రభుత్వమన్నారు. శిశువుల ఆరోగ్య రక్షణ ప్రధాన లక్ష్యంగా ఉండాలని, ముఖ్యంగా పుట్టిన శిశువుకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని, తద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

మహిళలు శిశువుకు ముర్రుపాలు పట్టించకుండా తేనె, గ్లూకోజ్ నీరు లాంటివి పట్టిస్తున్నారని, దీంతో శిశువు బలంగా ఉండరన్నారు. శిశువు ఆరుసార్లు పైగా మూత్రవిసర్జనచేస్తే సంతప్తికరమైన పెరుగుదల ఉన్నట్లుగా భావించాలన్నారు. శిశువు ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా ముర్రుపాలను తాగించాలని బాలింతకు సూచించారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, ఏపీడీ సట్ల వెంకట్ అన్నారు. గురువారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ రమేష్ బాబు, రైతుబంధు జిల్లా సభ్యుడు జాటోత్ నెహ్రూ నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో సేకరిస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వరిధాన్యం తెస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివద్ధి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్ సెంటర్లు 11, ఐకేపీ సెంటర్లు 7, మొత్తం 18 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. సకాలంలో రైతుల ఖాతాలో డబ్బు జమచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రెడ్డికుంట తండాలోని మిర్చి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిరగాని ఐలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పసులేటి వెంకట్రామయ్య, పార్టీ అధ్యక్షుడు రెడ్డెబోయిన గంగాధర్ యాదవ్, పాడిశెట్టి సమ్మయ్య, రవి చందర్ రెడ్డి, ఎర్రసాని సమ్మయ్య, ఎర్రసాని లింగయ్య, గిరగాని రవి, గిరగాని మల్లయ్య, సీసీ సుధాకర్, సెంటర్ ఇంచార్జీ రెడ్డెబోయిన మంజూల, మహిళా సంఘం అధ్యక్షురాలు దంతాలపల్లి రేణుక, సీఏ బీసు మమత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధుల కేటాయింపుపై కలెక్టర్ ఫిర్యాదు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ వంవార్డులలో అభివద్ధి నిధుల కేటాయింపు సమస్యపై సిపిఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ, కౌన్సిలర్ లో జిల్లా కలెక్టర్ శశాంకకు కు సామూహికంగా వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులో కౌన్సిలర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్కు విన్నవించారు కలెక్టర్ శశాంక అభివద్ధి పనుల విషయమే కౌన్సిలర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు కౌన్సిలర్లు కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రాలు వివరాలు ఇలా ఉన్నాయి . మహబూబాబాద్ మున్సిపాలిటీకి సీఎం మంజూరు చేసిన ఎస్‌డీఎఫ్ నిధుల పనుల నిర్ణయ ప్రక్రియ లో కౌన్సిలర్ల ను పరిగణ లోకి తీసుకోవాలి అని కోరారు ప్రతి వార్డుకు రూ.1 కోటీ కేటాయించాలని, విలీన గ్రామాలు, శివారు కాలనీల వార్డులకు అదనంగా నిధులు కేటాయింపుచేయాలి. విన్నవించార ప్రతి వార్డులలో స్థానిక కౌన్సిలర్ల కు అభివద్ధి నిధులు పనుల ఎంపిక బాధ్యతను కల్పించాలి అని విజ్ఞప్తి చేశారు ఎస్‌డీఎఫ్ నిధుల పనుల ప్రక్రియ లో ఎమ్మెల్యే ఏక పక్ష వైఖరిని నియంత్రించాలి అని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ లు, ఇతర సంభదిత అధికారులు, ఈ విషయం లో వ్యవహరిస్తున్న తీరును నియంత్రించాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కౌన్సిలర్లు సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేస్నం లక్ష్మ రెడ్డి, సీపీఐ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్, ఎడ్ల వేణు,, దందేబోయిన భుజ్జివెంకన్న, సిపిఐ కౌన్సిలర్ బి. నీరజ రెడ్డి ధర్మన్న కౌన్సిలర్లు , భూక్యా శ్రీను, బానోత్ హరిసింగ్, ఆరేంపుల విజయమ్మ, పోతరాజు రాజు, తాళ్ళపల్లి జగన్, సిపిఎం కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం, కౌన్సిలర్లు భూక్యా సునీత రవికుమార్, కోడి నాగ లక్ష్మి శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు

## రైతులు అధైర్య పడవద్దు...ప్రభుత్వం అండగా ఉంది

నవతెలంగాణ-మహబూబాబాద్

అకాల వర్షాలకు పంటలు నష్ట పోయామని రైతులు ఆత్మధైర్యాన్ని కోల్పోరాదని, ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. గురువారం కురవి మండలం సూధన పల్లి గ్రామంలో పర్యటించి అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మామిడి పంటలను రైతులతోనూ సంబంధిత వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. మొక్కజొన్న పంట కోల్పోయిన నాగయ్య కలెక్టర్కు వివరిస్తూ నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకొని మొక్కజొన్న వేశానని అకాల వర్షాలతో పంట నష్టపోయానని వాపోయారు. అదే గ్రామంలోని మామిడి తోట రైతు గాండ్ల వెంకన్న నేలరాలిన మామిడికాయలు కలెక్టర్కు చూపిస్తూ లక్షన్నర పెట్టుబడి పెట్టగా రెండు లక్షలు వస్తాయని ఆశించానని రెండు రోజుల్లో పంట విక్రయాలు ఉండగా చేతుకొచ్చిన పంట నేలరాలిపోయిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలకు ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ళముందే కోల్పోవడం బాధాకరమని... ప్రకతి వైపరీత్యాలకు ఎవరు ఏమి చేయలేమని రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడరాదని ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు ప్రభుత్వం అండగా ఉంటుందని నష్టపరిహారం వచ్చేలా కషి చేస్తామన్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి ఛత్రు నాయక్, ఉద్యానవన శాఖ అధికారి సూర్యానారాయణ తాసిల్దార్ ఇమ్మానియేల్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆశా కార్యకర్తల సేవలే కీలకం : డీడీఎంహెచ్‌వో

నవతెలంగాణ-గూడూరు

క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఆశా కార్యకర్తల కీలకమని మహబూబాబాద్ జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ ఏ అంబరీష అన్నారు గురువారం గూడూరు మండలంలోని భూపతి పేట రైతు వేదికలో గూడూరు, అయోధ్య పురం ,కొత్తగూడా ,గంగారం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు చెవి ,ముక్కు, గొంతు నోరు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై మూడు రోజుల శిక్షణ తరగతుల ప్రారంభించారు ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథిగా హాజరైన అంబరీష్ మాట్లాడుతూ చెవి, ముక్కు, నోరు గొంతు వ్యాధుల ప్రాథమిక దశలోనే గుర్తించి వాటి ఆరోగ్య సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించారు అత్యవసర పరిస్థితుల్లో క్షేతస్థాయిలో విధులు నిర్వహించే ఆశా కార్యకర్తలు, పై ఆసుపత్రులకు రిఫరల్ చేయవలసినట్లయితే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు ఇట్టి శిక్షణ కార్యక్రమములో డి పి హెచ్ ఎన్ మంగమ్మ , హెచ్ ఈ ఓ లోక్యా నాయక్, హెచ్ వి హేమలత పి హెచ్ ఎన్ మెరీనా,రత్నకుమారి, మరియు ఆశలు పాల్గొన్నారు.

## మే డే ను ఘనంగా నిర్వహించాలి

### సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మిక పండుగ హక్కుల దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహించాలని సిపిఎం మున్సిపల్ ఫ్లో లీడర్ సుర్ణపు సోమయ్య కోరారు గురువారం నంది నగర్ కాలనీలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం ఇమ్మడి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుపరం చేస్తూ దేశాన్ని నిరుద్యోగ సమస్యలోకి తీసుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులు పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు, ప్రాణత్యాగం చేసి పని గంటలు తగ్గించుకున్నారని తెలిపారు, కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు, కార్మికులు కర్షకులు మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు, ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య , బట్టు సురేష్, సురుగు రవి, సురుగు వెంకన్న, చిదిరాల తిరుపతి, కోట అశోక్, సయ్యద్ జానీ జాడి రామచంద్రు కామిల్ల రాజశేఖర్,దండు వెంకటేశు,వంకాయలపాటి సందీప్, పల్లె తిరుమల్లేష్, మాతంగి వీరబాబు,జాడి కన్నె బాబు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో తొర్రూరు మున్సిపాలిటీ

### రూ.66 కోట్ల అభివృద్ధి పనులపై సమీక్ష

### మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ అభివద్ధి శరవేగంగా నడుస్తుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం తొర్రూరు మండల అభివద్ధి కమిటీ చైర్మన్ పోనుగోటి సోమేశ్వరరావు, బీ ఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ల తో కలిసి హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ వెల్లడించారు. తొర్రూర్ మున్సిపాలిటీలో 66 కోట్ల రూపాయలతో జరగవలసిన పనులపై సమీక్షించారు. ఎస్డిఎఫ్ ఫేస్ వన్ 25 కిలోమీటర్ల మేర ఇంటర్నల్ పైప్ లైన్స్ కు 2 రెండు కోట్ల 50 లక్షలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు వెళ్లే దారులకు సిసి రోడ్ నిర్మాణం ఒక కోటి 20 లక్షలు, ఇండోర్ స్టేడియం కొరకు, ట్యాంక్ బండ్ నిర్మాణం, పార్క్ కు ఐదు కోట్ల 80 లక్షలు, జంక్షన్ లలో ఎల్ఈడి డిస్ప్లే బోర్డ్స్ కొరకు 2 కోట్లు, హైమాస్ లైట్స్ కొరకు 1 కోటి, వాటర్ డ్రైన్ మెయిన్ రోడ్డు టీచర్స్ కాలనీ వద్దా 10 కోట్ల50 లక్షలు, టియుఎఫ్ఐడిసి ఫెస్టు లో ఇంటర్నల్ సిసి రోడ్స్ మరియు ఇంటర్నల్ డ్రైన్స్ వార్డుకు కోటి రూపాయలు, మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్ కి 4 కోట్లు, రిక్రూట్మెంట్ ఆఫ్ మిషనరీ 2 కోట్లు స్టార్మ్ వాటర్ డ్రైన్స్ మూడు కోట్లు ఇంకా అదనంగా అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు కోటి రూపాయలు, బుడగ జంగాల భవన నిర్మాణం కొరకు 1 కోటి ఇంకా పూర్తి కావాల్సిన కమ్యూనిటీ హాల్స్ కొరకు 3 కోట్లు, దోబీ ఘాట్ రెండు కోట్లు, ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం కొరకు 14 కోట్లు మంజూరి కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. తొర్రూరు మున్సిపాలిటీకి 66 కోట్ల అభివద్ధి పథంలో నడిపిస్తున్నందుకు పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, ఈ ఈ రంజిత్ కుమార్, ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గూగులోత్ శంకర్, నాయకులు దొంగరి శంకర్, కర్ణ నాగరాజు, బిజ్జల అనిల్, చకిలేలా మణిరాజ్, పేర్ల జంపా, తూర్పాటి రవి తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన వివోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-కొత్తగూడ

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరుకుంది. వివోఏ లు మోకాళ్ళ నిలబడి నిరసన తెలిపారు. అంతేకాకుండా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటిడిఏ పిఓ అంకిత్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వివోఏ ల సంఘం అధ్యక్షులు సమ్మిలాల్ మాట్లాడుతూ వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు రాజేశ్వర్, ఈర్య, వాసం సురేష్, ప్రమీల, కల్పన, లక్ష్మి, దేవ్ సింగ్,గణపతి, బొల్లు రవి తదితరులు పాల్గొన్నారు..

## మే డే ను ఘనంగా జరుపుకుందాం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రపంచ కార్మిక వర్గపు హక్కుల పోరాట దినమైన మే1నీ ఘనంగా వాడవాడలా నిర్వహించాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరులో మున్సిపల్ కార్మికులు, రిక్షా కార్మికులతో 138వ మే డే పోస్టర్స్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సుమారు 45 కోట్ల మంది కార్మిక వర్గపు హక్కులను నాలుగు లేబర్ కోళ్ల పేరుతో కాల రాస్తున్నారని అన్నారు. కార్పొరేట్ కంపెనీల దోపిడిని యదేచ్ఛగా కొనసాగించుకోవడానికి మోడీ ప్రభుత్వం కార్మికులను, వారి శ్రమను అంబానీ, ఆదానీలకు అప్పచెప్పారని విమర్శించారు. కనీస వేతనాల చట్టం అమలు చేయకపోవడంతో కోట్లాదిమంది అసంఘటితరంగాల కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల సాధన కోసం కార్మిక వర్గం సంఘటితమై వర్గ పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు చింతా నవీన్, మంగళపల్లి ప్రసాద్, అర్వపల్లి వెంకన్న, సాయిలు, లక్ష్మయ్య, వెంకన్న, రామ్మూర్తి, శ్రీరాములు, నవీన్, వెంకటమ్మ, లక్ష్మి, పద్మ, సరూప, కార్తీక్, వెంకన్న, లక్ష్మయ్య, సాయిలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక









## ఎర్రబెల్లి రామ్మోహన్ రావుకు సర్పంచ్ సన్మానం



**నవతెలంగాణ-పర్వతగిరి**

రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్, ఆర్‌డిఎఫ్ విద్యాసంస్థల అధినేత ఎర్రబెల్లి రామ్మోహన్ రావు, వందితరావులకు, ప్రతిష్టాత్మక 30వ యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు గురువారం కల్లెడ లోని రామ్మోహన్ రావు స్వగృహానికి సర్పంచ్ దంపతులు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఆయనకు శాలువాతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావును కలిసిన సర్పంచ్‌ల ఫోరం



**నవతెలంగాణ-సంగెం**

మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన యం వెంకటేశ్వర్‌రావును మండల సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, ఉపాధ్యక్షులు గన్ను శారద సంపత్,రజిని రాము, కిషోర్, రమశ్రీనివాస్, రమగోపాల్, జ్యోతి జగన్మోహన్‌రావు, రజిత రమేష్, సుదర్శనం, స్వప్న అశోక్, కుమారస్వామి, మల్లేష్, కక్కెర్ల కుమారస్వామి, రాజు, ఎంపీటీసీ మల్లయ్య పాల్గొన్నారు.

## డీహెచ్‌పీఎస్ మండల ప్రథమ మహాసభ

**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

దళిత హక్కులపోరాటసమితి ప్రథమ మహా సభను విజయవంతం చేయాలని కో-కన్వీనర్ నిమ్మల మనోహర్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో నిమ్మల మనోహర్ మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతిలు హాజరవుతున్నారన్నారు. మహాసభ ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 9 ఏళ్లగడుస్తున్నా దళితులకు ఇచ్చిన హామీలు, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు, కేజీ టు పీజీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, దళితులపై దాడులు, కుల వివక్షత, హామీల గూర్చి సభలో చర్చించడం జరుగుతుందని విద్యార్థులు యువకులు, మేధావులు, ఉద్యమకారులు, కులసంఘ నాయకులు హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీ ట్యాంకు ద్వారా గ్రామంలోకి సప్లై చేసే మెయిన్ వాటర్ పైపుని గురువారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు పరిశీలించి గ్రామ పంచాయతీ సిబ్బందితో పనిని వేగవంతం చేసి పూర్తిచేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా స్థానికులకు నీటిని సరఫరా చేస్తున్న క్రమంలో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా సక్రమ నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29న దివ్యాంగులకు బస్‌పాస్‌ల శిబిరం

**నవతెలంగాణ-శాయంపేట**

శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈనెల 29న దివ్యాంగులకు 50 శాతం రాయితీపై బస్సు పాస్ పంపిణీ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టిసి బస్సు సెక్షన్ సిబ్బంది బంగారు సదానందం, ఓదేలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పరకాల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు బస్సు పాస్ శిబిరం నిర్వహిస్తున్నామని, దివ్యాంగులు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, ఫోటో, 50 రూపాయలు తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని దివ్యాంగులందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

## గో టూ విలేజ్ కార్యక్రమంలో కమిటీలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం లోని పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మిషన్ 50 రోజుల గో టూ విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా డెక్క రవీ కుమార్, అధికార ప్రతినిధి గా వల్లందాసు చిన్ని, ఉపాధ్యక్షులు గా వల్లందాసు సాంబరాజు,ప్రధాన కార్యదర్శి గా వల్లందాసు రాజ్ కుమార్, కోశాధికారి అబ్రం,కార్యవర్గ సభ్యులుగా వల్లందాసు భాస్కర్, ముఖ్య సలహాదారులు గా వల్లందాసు ఐలయ్య, మంద స్వామి, వల్లందాసు వెంకటయ్య, మందా వెంకన్న, గ్యార రవి,ఎం ఎస్ పి గ్రామ అధ్యక్షులుగా వల్లందాసు రంగయ్య, అధికార ప్రతినిధి గా కందిక సుధాకర్,ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షులుగా మంద సాంబరాజు, అదికార ప్రతినిధి నరకుడు రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడి గ్రామ కమిటీలు వేసినట్లు తెలిపారు.

## ఆటపాటలతో విద్యను నేర్పించాలి

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

అంగన్ వాడి టీచర్లు పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పించాలని తద్వారా వారిలో శారీరక, మానసిక అభివద్ధి సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి అన్నారు. గురువారం వరంగల్ ప్రాజెక్ట్ పైడిపల్లి సెక్టర్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి అధ్యక్షతన 14వ డివిజన్ సుందరయ్య నగర్ లో ప్రీ స్కూల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. మహిళలు, పిల్లల విషయంలో అంగన్వాడి టీచర్లది కీలక పాత్ర అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కే.లత, కే.రత్న శ్రీ, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, గ్రామ మహిళలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన నాళ్ళం సాయిలు ఇటీవల మతిచెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ పరామర్శించి మతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు,అలాగే 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, కర్మిల దుర్గారావు, పట్టాపురం వెంకట్ రాజ్, దేవేందర్, రాజు, పల్లె ప్రకాష్, బైరి వెంకన్న, వల్లందాస్ మధుకర్, ఎల్లయ్య, వీరస్వామి, పాషా, వినయ్, అబ్బాస్, స్వామి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు కళల పట్ల ఆసక్తిని పెంపొందించాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**

విద్యార్థుల్లో చదువుతో పాటు కళల పట్ల ఆసక్తిని పెంపొందించాలి అని వరంగల్ రీజినల్ కో-ఆర్డినేటర్ విద్యారాణి తెలిపారు.మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం లో క్యాంపు లో బాగంగా గురువారం ఆమె సందర్శించి జరుతున్న కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కళ్లకు గంతలు కట్టుకొని వివిధ వస్తువుల రంగులను విద్యార్థులకు చెప్పడం గమనించారు. అలాగే థియేటర్ ఆర్ట్స్,పబ్లిక్ స్పీకింగ్ అండ్ యాంకరింగ్ మరియు క్రాఫ్ట్ లో భాగంగా పిల్లలు తయారు చేసిన వస్తువులను తిలకించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సెక్రెటరీ రోనాల్డ్ రాస్ కు,విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమ్మయ్య,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయానికి రజక సంఘం విరాళం

**నవతెలంగాణ-సంగెం**

ఎల్గూర్‌రంగంపేట గ్రామ నూతన శివాలయానికి రజక సంఘం పెద్దలు భోగి రవి,ఎనబోతుల ఉప్పలయ్య ఆధ్వర్యంలో రూ.10116లు గుడి అభివృద్ధి కార్యకలపాలకు రజక కుల సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు.తమ వంతుగా ప్రథములుగా ముందుకు వచ్చి శివాలయ పరమ శివుని ఆశీస్సులకై తమ వంతుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల ప్రభాకర్,ఎంపీటీసీ పద్మశ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్లు జనగాం రమేష్,పెద్దగోని లక్ష్మీనారాయణ,శాబోతు శ్రీనివాస్,రజక కుల పెద్దలు ఎనబోతుల ఉప్పలయ్య, మాజీ ఉపసర్పంచ్ బోగి రవి,బందెల మల్లేష్, బెజ్జెంకి కొమ్మాలు,రావుల సదానందం,మండల లింగమూర్తి,బందెల రమేశ్ బాబు, మండల వీరస్వామి,బెజ్జెంకి వీరస్వామి,ఇమ్మడి సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని ఏనుగల్లు కు చెందిన బిమాల్ల రవీందర్ (25)గీసుకొండ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిచెందగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్ రావు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి ధైర్యం నింపారు. ఈ పరామర్శలో మాసాని శ్రీనివాస్, నెక్కొండ శ్రీనివాస్, మాంకాల శ్రీనివాస్, మాసాని బిక్షపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నవతెలంగాణ-ఐనవోలు**

నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఉడుతగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం నందనం సొసైటీ ఉపాధ్యక్షులు తక్కలపల్లి చందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బరిగెల ఆరోగ్యం, సొసైటీ డైరెక్టర్లు వడిచేర్ల శ్రీనివాస్, బొమ్మినేని బుచ్చిరెడ్డి, గ్రామ నాయకులు యాదవ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం అందేది కొందరికేనా ?



క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్న వ్యవసాయ అధికారులు

### 33శాతం పైన నష్టం జరిగితేనే పరిహారం చెల్లింపు

### వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలకే పరిహారం

**నవతెలంగాణ-శాయంపేట**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానలకు మొక్కజొన్న, వరి ధాన్యం, పుచ్చతోటలు, మామిడి తోటలు, మిర్చిపంటలు లక్షలాది ఎకరాల విస్తీర్ణంలో నష్టపోయాయి. పంట చేతికి అంది వస్తుందన్న తరుణంలో పకతి వైపరీత్యాలతో పంటనష్టం వాటిల్లగా రైతులు పంట సాగుకు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని లబోదిబోమం టున్నారు. ఇటీవల నర్సంపేట నియోజకవర్గంలో అకాల వడగళ్ల వర్షాలతో పంటలు దెబ్బతి నగా ముఖ్యమంత్రి కేసీఆర్ హుటాహుటిన హెలికాప్టర్లో పంట క్షేత్రాలను సంద ర్శించి బాధిత రైతులతో మాట్లాడి, ఎకరాకు రూ.10వేల పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోని రాష్ట్రవ్యాప్తంగా పకతి వైపరీత్యాలతో వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నుండి పరిహారం వస్తుందని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

అకాల వర్షాలతో నేల వాలిన మొక్కజొన్న పంటలను, వడగళ్ల వానతో నష్టపోయిన వరి ధాన్యం క్షేత్రాలను వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, ఏడీఏలు సందర్శించి పంట నష్టం పై సర్వే చేస్తున్నారు. ఇప్పటికే పంట నష్టం పై సర్వే నివేదికలు తయారు చేస్తున్నారు.

**33 శాతం పైన నష్టం జరిగితేనే నమోదు**

మక్కజొన్న పంటలు నేల వాలినా కూడ, పాలకంకి వేసి పీచు దశలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లితేనే పరిహారం జాబితాలో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. కంకులు వేసి నేల వాలిన పంటల రైతుల పేర్లు నమోదు చేయడం లేదు. 33 శాతం పైగా పంట నష్టం జరిగిన వాటికే సంబంధిత రైతుల పేర్లు నమోదు చేయాలని ఉన్నతాధికాలాదేశాల మేరకే సర్వే చేస్తున్నట్లు తెలపడం గమనార్హం.

**వడగళ్ల వానతో దెబ్బతిన్న వరి పంటలకు పరిహారం**

అకాల వర్షాలతో వరి ధాన్యం పంటలకు నష్టం వాటిల్లిన పరిహారం అందేలా లేదు. కేవలం వడగళ్ల వర్షంతో మొక్కజొన్న గొలుసులు రాలిపోతేనే నష్టపరిహారం కింద గుర్తించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో, ఏ ఈ ఓ లు వారి ఆదేశాల మేరకే పంట నష్టంపై సర్వే చేస్తున్నారు. పంట నష్టపరిహారం వస్తుందని ఆశలు పెట్టుకున్న రైతులకు ఉన్నతాధికారుల నియమ నిబంధనలతో పరిహారం అందుతుందని ఆశిస్తున్న ఆశలు నిరాశలుగానే మిగిలిపోనున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంట నష్టపోయినా అర్హులైన రైతులందరికీ పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# పెరిక సంఘాల ఆధ్వర్యంలో భద్రకాళి కళ్యాణోత్సవం



**నవతెలంగాణ-మట్టెవాడ**

కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 4 గంలకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన అనంతరం ఉదయం అమ్మవారికి పల్లకీసేవ , సాయంకాలం శేషవాహన సేవపై ఊరేగింపు జరిపారు. బుధవారం కార్యక్రమాలకు ఉభయదాతలుగా వరంగల్ పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం ఆధ్వర్యంలో విద్యారణ్య జయంతిని పురస్కరించుకొని భద్రకాళీ దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని విద్యారణ్యుల విగ్రహానికి పుష్పమాల సమర్పించి విద్యారణ్య జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. హరిహర బుక్కరాయలద్వారా ఆనెగొంది వద్ద విజయనగర సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసిన హైందవ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాణకర్త విద్యారణ్యులు. ఇతను వరంగల్ వాసి నాలుగు వేదాలకు భాష్యాలు రాసి వేద విజ్ఞానాన్ని ప్రజల ముంగిటకు తెచ్చి సకల జనులు దక్షిణాపథం మొదలుకొని సమస్త భారతావనిలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి అని భద్రకాళి ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు విద్యారణ్యుడి చరిత్రను వివరించారు. ఆలయ ఆవరణలో పెరిక కులస్తులకు జూట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించి అమ్మవారి కృపతో కార్పొరేషన్ సాకారం కావాలని విన్నవించుకున్నారు. పెరిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణోత్సవాల్లో ప్రొఫెసర్ వడ్డె రవీందర్, దిడ్డి నరేందర్, దిడ్డి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు చింతం ప్రవీణ్, సంగని మల్లేశ్వర్, చింతం సదానందం, తిరుపతి వర్మ, సోమిశెట్టి శ్రీనివాస్, ఎంబాడి రవీందర్, అల్లం నాగరాజు, పోతరాజు రాజేశ్వర్‌రావు, బీర శంకర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు నష్ట పరిహారం ఇస్తున్నారా.... లేక బిక్షం వేస్తున్నారా..

### పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి



**నవతెలంగాణ-ఆత్మకూర్**

వడగళ్లతో కురిసిన అకాలవర్షానికి రైతులు భారీగా నష్టపోతే ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించకుండా ఎకరానికి బిక్షం ఏసినట్లు రెండు మూడు వేలు ఇవ్వడం సిగ్గుచేటని పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డీ అన్నారు. ఆత్మకూరు మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతు గత సంవత్సరం వందలాది ఎకరాలల్లో మొక్కజొన్నవరి,మిర్చి పంటలు ఎకరానికి యాభై వేళా నుండి డెబ్బై వేలు నష్ట పోతే ప్రభుత్వం కేవలం రైతులకు పరిహారం ఇవ్వకుండా కేవలం బిక్షం వేసినట్లు రూ 2000 నుండి రూ 3000 ఇవ్వడం సిగ్గు చేటని అన్నారు. రైతుల పైన బిఆర్ఎస్ ప్రభుత్వానిది కపటప్రేమ ప్రదర్శిస్తుందని అన్నారు. కనీసం ఫసల్ బీమా పథకం అమలు పరిచిన నష్ట పరిహారం అందేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే రైతులు భారీగా నష్ట పోయారని రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్తారని అన్నారు. గత మూడు రోజుల నుండి వీదురు గాడ్పులు,వడగళ్ల వాన దెబ్బకు పరకాల నియోజకవర్గంలో వేలది ఎకరాలు నష్టం జరిగిందని అన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల చేత సర్వే చేయించి ఎకరానికి యాభై వేళా చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నిర్లక్ష్యం చేస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రెండు పర్యాయాలు రైతు నష్ట పోయి పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటే రైతులకు ఆదుకునేది పోయి సంబరాలు చేసుకుంటారా అని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దుయ్య పట్టారు. రైతులకు ఉచితంగా ఎరువులు,విత్తనాలు, నష్ట పరిహారం చెల్లిస్తామన్న ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసారు. రైతులు ఎవరు అధైర్య పడొద్దని మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్,సర్పంచ్ ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,పాక్స్ చైర్మన్ రవీందర్,మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ బయ్యా తిరుపతి,డైరెక్టర్ జయపాల్ రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ పరికిరాల వాసు,కుమారస్వామి,కడబోయిన రవి,పూజారి రాము,తనుగుల సందీప్,శ్యామ్,రమేష్,జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మేలైన గొర్రెలను ఎంపిక చేసుకోవాలి

**నవతెలంగాణ-దామెర**

ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకం దారులకు అందిస్తున్న పథకంలో మేలైన గొర్రెలను ఎంపిక చేసుకునే బాధ్యత లబ్ధిదారులదే అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్ నారాయణ అన్నారు. గురువారం దామెర మండలంలోని ఊరుకొండ రైతు వేదికలో దామెర పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకం పై లబ్ధిదారులకు అవగాహన సదస్సును కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకట్ నారాయణ హాజరై మాట్లాడుతూ రెండో విడత అలా కాకుండా సరిఅయిన మేలు జాతి గొర్రెలను ఎంపి క చేసుకోవాలని ఆయన గొర్రెల పెంపకం దారులను కోరారు.ఎంపీపీ కాగితాల శంకర్ మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఒ క్కొక్కరికి ఉచితంగా 21 గొర్రెలను ఇస్తూ వారి అభివద్ధికి తోడ్పడుతున్నాడని అ న్నారు. ఈ విధంగా గొర్రెలను పంపిణీ ఏ రాష్ట్రంలోనూ లేదని మన రాష్ట్రంలోనే గొల్ల కురుమల అభివద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్,వైస్ఎంపీపీ జాకీర్‌అలీ, మండలపార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, లక్ష్మణ్, రవి ,సిరాజుద్దీన్, శంకర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన జీఆర్ గ్రూప్ మేనేజర్ కొక్కు మహేష్ మేర

**నవతెలంగాణ-హనుమకొండ**

మే 7న బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతి హాజరవుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, బిఎస్పి పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమ లక్ష్మి మేర , రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ తో జి. ఆర్. గ్రూప్ సీనియర్ మేనేజర్ కొక్కు మహేష్ మేర కు పార్టీ కండువా కప్పించి పార్టీలోకి ఆహ్వానించారు , ఈ సందర్భంగా కొక్కు మహేష్ మేర మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడనై బిఎస్పి పార్టీలో చేరడం జరిగిందని అదే విధంగా నాకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహన్ కి సహకరించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా కన్వీనర్ సోమ లక్ష్మి కి అభినందనలుతెలియజేస్తున్నానని అన్నారు.



## కౌడిన్య పరపతి సంఘం సభ్యులకు అండగా ఉంటాం

**నవతెలంగాణ-ఆత్మకూరు**

అనారోగ్యంతో మృతి చెందిన పొగాకుల సురేందర్ కుటుంబాన్ని కౌండిన్య పరపతి సంఘం బృదం పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పొగాకుల సురేందర్ అనారో గ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబాన్ని కౌండిన్య పరపతి సంఘం జిల్లా నాయకులు బొల్లికొండ శ్రీనివాస్,పొగాకుల పవన్,మచ్చిక మనోజ్, పొగాకుల సంతోష్,పొగాకుల రాజు,పూజారి శ్రీనివాస్,పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసి మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



**నవతెలంగాణ-పరకాల**

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.సంతోష్ కుమార్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య చదువుకోవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో తోడ్పాటును అందిస్తుందని ,ఇన్ని రోజులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,ఆ ఇబ్బందులను గుర్తించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పలుమార్లు వినతి పత్రం అందించడంతో స్పందించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఉన్న శిథిలమైన భవనం రెండు ఎకరాల ఏడు గంటల భూమిని డిగ్రీ కళాశాలకు కేటాయిస్తున్నట్లు త్వరలోనే బిల్డింగు పనులు నిర్మించేలా హామీ ఇవ్వడం సంతోష్ దాకామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనానికి సహకరించిన ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ను అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవికుమార్ దుప్పటి సంజయ్ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్ ,ఈశ్వర్ మహేష్ ,శివ ,ఉమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సోదరులు అభివృద్ధి చెందాలి

**నవతెలంగాణ-శాయంపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ సోదరుల జీవనోపాధి కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెందాలని పశుసంవర్ధక శాఖ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రెండో విడత గొర్రెల పంపిణీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం యొక్క విధివిధానాలు, అమలు ప్రక్రియ పై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు అడిగిన సందేహాలను నివత్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఏడి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ సునీల్, డాక్టర్ వినయ్, సిబ్బంది రమేష్ బాబు, సారంగం, యాదవ సోదరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ శిబిరాల ఏర్పాటు అభినందనీయం

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

బేతనియ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వారం రోజుల పాటు వేసవికాల విరామ బైబిల్ పాఠశాల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఆయుబ్ అన్నారు. గురువారం లేబర్ కాలనీలోని విరామ బైబిల్ పాఠశాల శిక్షణ తరగతులను ఆయుబ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే చెడు మార్గం వైపు వెళ్లకుండా వారిని సన్మార్గం వైపు నడిపించే విధంగా ఉచిత తరగతులు నిర్వహించడం, ఈతరగతులకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 700 మంది విద్యార్థులు హాజరవ్వడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఆయుబ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో బేతనియ ప్రార్థన మందిరం మతపెద్దలు, పాస్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్‌పీ ముగింపు సభను విజయవంతం చేయండి

### దళిత శక్తి మండల అధ్యక్షులు మాదాసి కుమారస్వామి



**నవతెలంగాణ-ధర్మసాగర్**

పదివేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం ధర్మసాగర్ మండల అధ్యక్షుడు మాదాసి కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న స్వరాజ పాదయాత్ర ముగింపు సభ గోడ పత్రికను ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనగారిన ప్రజలు 90 శాతం మంది బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలు ఉన్నారని, వారు సమాజంలో సామాజిక గౌరవం,ఆర్థిక రాజకీయ చైతన్యం లేకుండా జీవిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రజలందరి కోసం డీఎస్పీ దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పదివేల కిలోమీటర్ల పాదయాత్రను గత 2022 మార్చి నెల 15వ తేదీన నాగుల్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ స్వరాజ పాదయాత్ర దాదాపు 412 రోజులపాటు 3000 గ్రామాలు 300 మండలాలు 33 జిల్లాలలో కొనసాగుతూ ఈనెల 30న హైదరాబాదులోని సరూర్నగర్ లోని క్రీడా మైదానంలో కాన్సిరాం రణస్థలమైన ఈ ప్రాంతంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గొప్ప ముగింపు వేడుకల్లో మండలంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ, ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల డిఎస్పి కోశాధికారి కొట్టే యోసేబు, ఉపాధ్యక్షులు వడ్ల రాజు, మండల నాయకులు చిట్యాల దినేష్,ఆదాం, కోలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నవతెలంగాణ-రాయపర్తి**

రైతులకు ఆర్థిక లబ్ది చేకూర్చేందుకు రాష్ట్ర సర్కారు గ్రామాల్లో ఐకెపి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా గురువారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ గన్నారం, ఏకే తండా, సూర్య తండా, జేతురాం తండా, మైలారం, మహబూబ్ నగర్, రాగన్నగూడెం, మొరిపిరాల, కాట్రపల్లి, బురహన్ పల్లి, కొండూరు, జింకురాం తండాల్లో కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, సర్పంచులు కర్ర సరిత రవీందర్‌రెడ్డి, కుక్కల భాస్కర్, తెతాకుల సుమతి యాదవ రెడ్డి, గాదె హేమలత రవీందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సూదులు దేవేందర్, బోనగిరి ఎల్లయ్య కిషన్, పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

**నవతెలంగాణ-ఖానాపురం**

గ్రామ పరిధిలో రోజువారి పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని చిలకమ్మ నగర్ గ్రామపంచాయతీని గురువారం సందర్శించారు. సందర్శనలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించి జర్మినేషన్ పెంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ ని సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లో వర్మికల్ పోస్ట్ తయారు చేసి గ్రామపంచాయతీకి అదనపు ఆదాయం చేకూర్చాలని అన్నారు. స్మశాన వాటిక చుట్టూ బయోఫెన్సింగ్ ఏర్పాటు చేసి వాడకంలోకి తేవాలన్నారు.వేసవికాలంలో గ్రామ ప్రజలకు నీటి ఎద్దటి తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ సునీత రాజు, కరోబార్ రవి, తదితర గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుదైన ప్లాస్టిక్ సర్జరీతో బాలికకు ఎంజీఎంలో చికిత్స

**నవతెలంగాణ-మట్టెవాడ**

50 శాతం కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేరిన ఆరేళ్ల బాలికకు అరుదైన ప్లాస్టిక్ సర్జరీలు చేసి బర్న్ వార్డులో వైద్యుల బందం మెరుగైన వైద్యం అందించడంతో అపస్మారక స్థితిలో నుండి కోలుకున్నదని వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. హనుమకొండకు చెందిన సన (6) అనే బాలిక పతంగి ఆడుతూ విద్యుత్ షాకుకు గురికావడంతో శరీరం 50శాతం కాలిపోయి అపస్మారక స్థితిలో ఎంజీఎం ఆసుపత్రిలో చేరగా ప్రథమ చికిత్స అనంతరం ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో విభాగ అధిపతి రంగస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ కవిత, వీరాజ్‌లతో కూడిన బందం 3 మేజర్, 4 మైనర్ సర్జరీలు చేసి ఏడు యూనిట్ల రక్తం ఎక్కించడంతో ఆరోగ్యం మెరుగు పడిందని ఈ సందర్భంగా వైద్యులను ఆయన అభినందించారు. పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, కార్పొరేటర్ విజయభాస్కర్‌లు అనునిత్యం ఆసుపత్రిని సందర్శించి రోగికి మానసిక ధైర్యాన్ని అందిచ్చడం పాప త్వరగా కోలుకోవడానికి ఉపయోగపడిందని అన్నారు. పాప కోలుకునేలా వైద్య సేవలు అందించిన ఆసుపత్రి వైద్య, నర్సింగ్, స్థానిక ఆర్‌ఎంఓలకు బాలిక తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలిపారు.

## వరి ధాన్యం డబ్బుల చెల్లింపుల్లో కోత

### ఇప్పించాలని రైతుల వేడుకోలు

**నవతెలంగాణ-శాయంపేట**

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించగా ధాన్యం తూకంలో కోతలు విధించడమే కాక, డబ్బుల చెల్లింపుల్లో కోత విధించారని, కోత విధించిన డబ్బులు చెల్లించాలని రైతులు జీడిమడ్ల రమేష్, రవి, రేణిగుంట్ల వనమ్మ లు తెలిపారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది రబీ సీజన్లో వరి పంట సాగు చేసి, ఐకెపి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించగా ధాన్యం తూకంలో కోతలు విధించారని, డబ్బుల చెల్లింపుల్లో రెండు మూడు బస్తాల ధాన్యం డబ్బులకు కోత విధించారని రైతులకు తెలిపారు. ఇదే విషయమై పి ఎ సి ఎస్ డైరెక్టర్ సదర్ లాల్ వద్దకు నిర్వాహకులను పిలిపించి అడుగగా డబ్బులు చెల్లిస్తామని చెప్పారని, ఇప్పటివరకు తమకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోత విధించిన డబ్బులు వెంటనే చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరారు.

## కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలి

**నవతెలంగాణ-సంగెం**

ఉపాధిహామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ యూ మండల కార్యదర్శి ఎండి. ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. గురువారం ఉపాధి పనుల క్షేత్రాలను ఆయన సందర్శించి కూలీలతో ముచ్చటించారు. చేసిన పనులకు బిల్లులు సకాలంలో అందుతున్నాయా? లేదా ? అని అడిగితెలుసుకున్నారు. పనిప్రదే శంలో టెంటు, నీటి వసతులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీల డబ్బులపై ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి ఉపాధి హామీ కింద పనిచేస్తున్న కూలీల డబ్బులు వెంటనే జమ చేయాలన్నారు. లేనిపక్షంలో కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని అన్నారు. ఈ ఆందోళనలకు ప్రభుత్వ యంత్రాంగమే బాధ్యత వహించాలన్నారు.

## మే డే ను ఘనంగా నిర్వహించాలి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాబాద్ పట్టణంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి భానోత్ సీతారామయ్య పిలుపునిచ్చారు గురువారం పట్టణంలో 15.16వార్డు లో మహిళలకు ఎర్ర చీరలు పంపిణీ చేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటుపరం చేస్తూ దేశాన్ని నిరుద్యోగ సమస్యలోకి తీసుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులు పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు, ప్రాణత్యాగం చేసి పని గంటలు తగ్గించుకున్నారని తెలిపారు, కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు









## బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా చెడుపాక వెంకన్న



**నవతెలంగాణ-మహబూబాబాద్**

బిఎస్పీకార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన చెడుపాక వెంకన్నను నియమించినట్లు బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు తెలిపారు.ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతు బిఎస్పీ కేవి నిరంతరం కార్మికుల పట్ల నిలబడి తమ హక్కుల సాధనకోసం పోరాటం చేస్తుందని అన్నారు.బిఎస్పీ కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షులు చెడుపాక వెంకన్న మాట్లాడుతు నా నియామకానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

## సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు వేగవంతంగా చేపట్టాలి : కలెక్టర్



**నవతెలంగాణ-మహబూబాబాద్**

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల ను సంబంధిత ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డోర్నకల్ గార్ల మండలాలలో చేపడుతున్న సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ వేగవంతం చేయాలన్నారు 14వ ప్యాకేజీలు 29 కిలోమీటర్లు 15 వ ప్యాకేజీలో 17 కిలోమీటర్లు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. సుమారు 8 గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు చేపట్టినట్లు తెలియజేశారు ఈ ప్యాకేజీలలో 33 కెవి లైన్ సబ్‌స్టేషన్ నిర్మాణం ఉన్నందున తరలింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సుమారు 66 కోట్ల తో ఈ ప్రాజెక్టు నిర్మాణాల్లో చేపట్టినందున పనులు వేగవంతంగా చేపట్టవలసి ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డిఓ కొమరయ్య ఇంజనీరింగ్ అధికారులు కే శ్రీనివాస పాల్గొన్నారు.

## క్రీడాశిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మహబూబాద్ జిల్లా గ్రామీణ వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు తెలంగాణ ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన 10 క్రీడా శిబిరాలలో మే 1వ తేదీ నుండి 31 వ తేది వరకు 14 సంవత్సరాల బాలబాలికలకు వేసవి శిక్షణ శిబిరాలు వివిధ క్రీడాంశాలలో నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా యువజన క్రీడల అధికారి బి అనిల్ కుమార్ తెలిపారు . జిల్లాలో ఎంపిక చేయబడ్డ శిబిరాలు శిక్షకులు వివరాలకు సంబంధించి కురవి మండలంనకు గాను జెడ్ పి హెచ్ ఎస్ మైదానం నేరెడ లో ఎం.వెంకటేశ్వర్లు, కబడ్డీ, వాలీబాల్, మరిపెడ మండలానికి గాను జెడ్ పి హెచ్ ఎస్ యెల్లంపేట మైదానం లో ఐ.సురేష్, కబడ్డీ, అథ్లెటిక్స్, నరసింహులపేట మండలానికి గాను యు పిఎస్ జయపురం మైదానంలో ఎస్ వీరయ్య వాలీబాల్, టేబుల్ టెన్నిస్, నెల్లికుదురు మండలానికి గాను జెడ్ పి హెచ్ ఎస్ రాజులకొత్తపల్లి మైదానం లో ఎం.డి ఇమాం పాషా, కబడ్డీ, అథ్లెటిక్స్, దంతాలపల్లి మండలానికి గాను జెడ్ పి హెచ్ ఎస్ దంతాలపల్లి మైదానంలో ఉపేందర్, శ్రీనివాస్, కబడ్డీ, వాలీబాల్, చిన్నగూడురు మండలానికి గాను జెడ్ పి హెచ్ ఎస్ చిన్న గూడూరు మైదానంలో జె భవాని, ఖోఖో, యోగ, గార్ల మండలానికి గాను జెడ్ పి హెచ్ ఎస్ మైదానంలో ఆర్ ఉమేష్, బాస్కెట్ బాల్, తొర్రూరు మండలానికి గాను తెలంగాణ క్రీడా ప్రాంగణం మాటేడు మైదానంలో టి. వంశీకష్ణ, కబడ్డీ, ఖోఖో, ఇనుగుర్తి మండలానికి గాను జెడ్ పి హెచ్ ఎస్ ఇనుగుర్తి మైదానంలో కె కిరణ్ కుమార్, వాలీబాల్,గంగారం మండలానికి గాను ఆశ్రమ హై స్కూల్ మైదానం గంగారం నందు బి. భరత్ కబడ్డీ, వాలీబాల్, క్రీడలకు శిక్షకులుగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించాబడునని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి.అనిల్ కుమార్ తెలియజేశారు.

## యాసంగిలో నష్టపోయిన ప్రతీరైతును ఆదుకోవాలి



**నవతెలంగాణ-కొత్తగూడ**

అకాల వర్షాల కారణంగా యాసంగి లో నష్టపోయిన ప్రతి రైతును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల ప్రధాన కార్యదర్శి బూర్క ప్రకాశ్ అధ్యక్షతన ఆసంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నీటిపాలై తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు పెట్టుబడి కోసం చేసిన అప్పులు పెరిగిపోతున్నాయి తప్ప సమస్య లు పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు కంగాల సురేందర్, కల్తీ సమ్మయ్య, శ్రీకాంత్, సతీష్,నవీన్,సమ్మయ్య పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

**నవతెలంగాణ-పరకాల**

వడగండ్ల వానతో మొక్కజొన్న, వరి పంట రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయకులు మొలుగూరి బిక్షపతి అన్నారు. గురువారం ఇటీవల వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి ,మొక్కజొన్న పంటలను నడి కూడా మండలంలోని నడి కూడా ,నర్సక్క పల్లె ,పులిగిల్ల, చర్లపల్లి తదితర గ్రామాల్లో వడగర్ల వానతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయముకు చేరుకొని ఆర్డిఓ రాముకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం, ఈనెల లో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం కింద ఒక ఎకరాకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని తెలిపారు .గత సంవత్సరం వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు లబ్ధి చేకూరలేదని టిఆర్ఎస్ నాయకులకే నష్టపరిహారం రైతు చెక్కులు అందాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం జరుగుతుందన్నారు .ఇప్ప టికైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా రైతు పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడి కూడా మండల అధ్యక్షులు రాజిరెడ్డి ,పరకాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,నాయ కులు ఆర్పి జయంతి లాల్ ,రవీందర్ యాదవ్, సాంబ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి ,కిషన్ రావు ,పురుషోత్తం, కుమారస్వామి ,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షలు మాఫీ



### పీపుల్స్ మార్చ్‌లో బీఆర్ఎస్, బీజేపీపై సీఎల్పీ నేత భట్టి ఫైర్

**నవతెలంగాణ-వేలేరు**

కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇందిరమ్మ ప్రభుత్వమని సీఎల్పీ నాయ కుడు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రెండవ రోజు వేలేరు మండల కేంద్రానికి చేరుకుంది. భట్టి పాద యాత్ర ఆసాంతం రైతులు, మహిళల సమస్యలు తెలుసుకుంటూ సాగింది. వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ఖజానాను మొత్తం నలుగురే దోచుకుంటున్నారని విమర్శించారు. పేపర్ లీకేజీలో బీఆర్ఎస్ నాయకుల పాత్ర ఉందని అన్నారు. దళితబంధు పేరుతో దళితులను దగా చేస్తున్నారని అన్నారు.

కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య, టీపీసీసీ సభ్యులు గంగారపు అమతరావు, మండల పార్టీ అధ్యక్షుడు కత్తి సంపత్, ఎంపీటీసీ జల్తారిసంపత్, ఉపసర్పంచ్ సద్దాం హు స్సేన్, సీనియర్ నాయకులు తెలంగాణ అమరేందర్ రెడ్డి, వణం సాంబయ్య, లక్ష్మణ్ నాయక్ , పిన్నింటి తిరుపతి రెడ్డి, వేలేరు గ్రామ శాఖ అధ్యక్షుడు జుర్రు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలి





**నవతెలంగాణ-నెల్లికుదురు**

కార్మిక చట్టాలను తక్షణమే అమలు చేసి సుప్రీం కోర్టు చెప్పిన సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలకును వివోఏలకు తక్షణమే అందించాలని ప్రజా సంఘాల జాతీయ నేత పెరమల్ల బాబు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని సమ్మె గురువారం నాటికి 11వ రోజు చేరిన సందర్భంగా సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు ప్రభుత్వాలు కార్మికులను కర్షకులను చిన్న చూపు చూడటం సరైన ది కాదని అన్నారు ఒక వ్యక్తి బ్రతకడానికి కోసం ప్రభుత్వాలు సర్వేలు చేసి ఒక మనిషికి ఎంత ఖర్చవుతుంది సగటు అనే సర్వే తో పూర్తి ఆధారాలతో చేసినప్పుడు సుప్రీంకోర్టు సగటు ఖర్చు నిమిత్త కోసం ఒక కుటుంబానికి 20వేల పైకి ఖర్చవుతుందని తెలిపాయింది దానికోసం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆ రోజుల్లో తేల్చి చెప్పింది ప్రభుత్వాలు వాటిని నమ్మడం అమలు చేయడంలో విఫలం చెందాయని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కార్మిక చట్టాలను అమలు చేస్తే పేదల బ్రతుకులు మారుతాయి అన్నారు వివోఏలు కుటుంబాలను అభివద్ధి చెందింది స్త్రీలక బ్యాంకు నుండి లోన్లు ఇప్పించి తిరిగి వాటిని కట్టిస్తూ మొండిబాఖ్యాలను రికవరీ చేపిస్తూ ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు బ్యాంకులకు కూడా ఎంతో సహకరిస్తున్నారని అటువంటి వివోలను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సర్పు నుండి ఐడి కార్డులు మంజూరు చేసి బీమా సౌకర్యం కల్పిస్తూ అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతలు అవకాశం కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివోఏలు బీరు యాకయ్య రాధిక హనుమంతు యాకమ్మ విజయలక్ష్మి యాదమ్మ శ్వేత అశోకు శ్రీను రాము, బాలాజీ స్వప్న హైమావతి నసీహత్ బేగం సరిత ఉష ఉపేందర్ ఆదిలక్ష్మి రేణుక వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

**మోకాళ్లపై నిల్చుని వివోఏల వినూత్న నిరసన**

**గార్ల** : వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి నెలకి 26 వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ లు డిమాండ్ చేశారు. వివో ఏల సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవాదిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో వివోఏలు మోకాళ్లపై నిల్చుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రభుత్వం వివోఏల చేత అన్ని పనులను చేయించుకుంటుందని వారికి వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. వివో ఏ లకి ఇన్సూరెన్స్ తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి స్పందించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం లో మండల నాయకులు బోళ్ల ఉమా, అనిత, మనోహర్, అరుణ, వీరలక్ష్మి, సరిత, లత, కల్పన ,మంగ్యి, విజయకుమార్, సురేష్, వెంకటేష్ ,సైదులు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### జెడ్పీటీసీ మార్గం బిక్షపతి



**నవతెలంగాణ - వర్ధన్నపేట**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు పండించిన ప్రతీ గింజను మద్దత్తు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి తెలిపారు. గురువారం మండలంలోని రామవరం,దివిటీ పెల్లి గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ మార్గం బిక్షపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతును రాజు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అందుకే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారని వెల్లడించారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఉచితంగా ఇస్తుందని అన్నారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2060, రెండవ రకానికి రూ. 2040 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి,సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య,ఐకేపీ సీసీ రమేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు రామవరం సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, దివిటిపల్లి సర్పంచ్ బుంగ లత ప్రవీణ్, స్థానిక నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతుల పక్షపాతి కేసీ ఆర్ ప్రభుత్వం అని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీ నివాస్ అన్నారు.గురువారం మండలంలోని మాటేడులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ కాకికాల హరిప్రసాద్, స్థానిక సర్పంచ్ వల్లపు శోభ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అన్నదాతలకు మేలు చేయాలని ఏ గ్రేడ్ రకానికి రూ.2,060, మామూలు రకానికి రూ.2,040 మద్దతు ధర కల్పిస్తుందన్నారు. వ్యవసాయం దండగ అన్న అభిప్రాయం నుంచి తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సకాల సౌకర్యాలు కల్పించి వ్యవసాయం అంటే పండుగ అనే పరిస్థితికి వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కెసిఆర్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు చేసిన 48 గంటల్లో (రెండు రోజుల్లో) నే వారి ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుందని,ఈ విషయంలో నిధుల కొరత ఏమాత్రంలేదని స్పష్టం చేశారు. రైతులకు మంచి చేసే ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఉండగా ఎవరూ దిగులు చెందాల్సిన అవసరం ఏ మాత్రం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,సొసైటీ డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్ రాజు,వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు నకరికంటి కొమరయ్య,పోలేపల్లి సర్పంచ్ వందుల యాకయ్య, మండల కో- ఆప్షన్ సభ్యుడు ఎస్.కె అంకూస్, రైతుబంధు అధ్యక్షుడు కొమరారెడ్డి,సీఈవో మురళి,నాయకులు కల్వకులను సురేందర్ రాజు, భాస్కర్, రవి నాయక్,పాషా, సెంటర్ ఇన్చార్జి జ్యోతి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

ఇనుగుర్తి మండలం లో యాసంగి సీజను,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పిఎసిఎస్,కే సముద్రం అధ్యక్షులు దీకొండ వెంకన్న ఆధ్వర్యంలో ఇనుగుర్తి 1, 2 సెంటర్లను మండల పరిషత్ అధ్యక్షులు కేసముద్రం ఒలం చంద్రమోహన్ , కేసముద్రం జడ్పిటిసి సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల రైతు బంధు సమితి సభ్యులు దామర కొండ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి తాసిల్దార్ శ్రీ అబీదలి , మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న , ఆయా గ్రామాల సర్పంచులు, దార్ల రామ్మూర్తి , మామిడి శోభన్ , బానోతు రాము , జాటోత్ అరుణ హరిచంద్ర , ఎంపీటీసీ సభ్యురాలు, పింగిలి రజిత శ్రీనివాస్ మాలోత్ మంజుల మంగ్యా నాయక్ , రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మాలోత్ మంగ్య నాయక్ , శ్రీ నజీర్ అహ్మద్ , శ్రీ సమ్మి గౌడ్ , వ్యవసాయ విస్తరణ అధికారి మురళి , పిఏసిఎస్ డైరెక్టర్లు , పిఏసిఎస్ సీఈవో వెంకటాచలం , రైతులు పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మాట్లాడుతూ రైతులు యాసింగి సీజన్లో పండించిన వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి 17% లోపు తేమ ఉండే విధంగా వారి చేనులోనే ఆరబెట్టుకొని మట్టి పిల్లలు,చెత్త, తాలు, లేకుండా, బాగా ఆరబోసుకొని,కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని వారు కోరారు, ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి, క్వింటాల్ కు



రూపాయలు 2060 గాను అదేవిధంగా సాధారణ రకానికి రూపాయలు 2040 ప్రకటించడం జరిగింది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే ముందు వారి యొక్క భూమి పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డుకు అనుసంధానమై ఉండి వాడుకలో లో ఉన్న బ్యాంక్ అకౌంట్ బుక్కు జిరాక్స్ తీసుకురావాలని కోరడం జరిగింది, నాణ్యత ప్రమాణాలు పాటించిన పిదప వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద టోకెన్ తీసుకొని ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు



**నవతెలంగాణ-నెల్లికుదురు**

మండలంలోని రామన్నగూడెం రత్తి రామ్ తండా నాగారం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని హమాలీలు సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు ట్రాన్స్పోర్ట్ చేస్తూ రైతులకు సహకరించాలని అన్నారు రైతులు వడ్లను శుభ్రంగా గడ్డి లేకుండా తూర్పాల పట్టుకుని తీసుకువచ్చి టోకెన్ సీరియల్ ప్రకారం నిర్వహించుకోవాలని అన్నారు వెంట వెంటనే చేసి వారికి డబ్బులు అందే విధంగా నిర్వాహకులు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కు నాయక్ ఉప సర్పంచ్ కాసం లక్ష్మారెడ్డి ఎంపీటీసీ సుమలత మురళి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ టాన్ సింగ్ ఏ పి ఎం వరదయ్య సీసీలు పుల్లయ్య వెంకటయ్య నిర్వాహకులు సమ్మక్క సారక్క వివో అధ్యక్షురాలు బొల్లం అనిత కోశాధికారి గాండ్ల విజయ హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవాట్ల పెంపొందించేందుకు పట్టుదలతో అనుకున్నది సాధించేందుకు విద్యార్థుల సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందని అందుకొరకు సమ్మర్ క్యాంపు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశం మందిరంలో విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు సమ్మర్ క్యాంపు నిర్వహణపై విద్యాశాఖ అధికారులతోను స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతోనూ సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వహణకు 150 మంది విద్యార్థుల తో సమ్మర్ క్యాంప్ నిర్వహణ చేపట్టాలన్నారు విద్యార్థుల ఆసక్తి గమనించి ఆయా రంగాల్లో ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థుల అభిరుచులను బట్టి తెలివితేటలు పెంపొందించేందుకు క్రీడలు, గీతాలు నత్య వ్యాసరచన పోటీలు వక్తత్వం చిత్రలేఖనం స్పోకెన్ ఇంగ్లీష్ వంటివి నిర్వహించాలని సూచించారు. అందుకు కావలసిన భోజన వసతి సౌకర్యాలను సమకూరుస్తామన్నారు బంజారా సేవా సమితి స్పోకెన్ ఇంగ్లీష్ లోను, మ్యాథమెటిక్స్ లో మెలకువలు నేర్చుకునేందుకు వందేమాతరం ఫౌండేషన్ లు సిద్ధంగా ఉన్నాయన్నారు కేసముద్రంలో వాలీబాల్ క్రీడలకు అవకాశం ఉందని మహబూబాబాద్ లో బాస్కెట్బాల్ నేర్చుకునే వెసులుబాటు ఉందన్నారు. విద్యార్థులకు పాఠశాలలు నిత్య ప్రయోగశాలగా తీర్చిదిద్దేందుకు సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి రామారావు వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ రావు, గార్ల నుండి బంజారా సేవా సమితి నిర్వాహకులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమాజహితం కోరాలి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అపర భగీరథుడు గా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం కషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గురువారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నమస్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను సమ భావనతో చూడాలని గొప్ప ఉద్దేశంతో జయంతులను, పండుగలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కైలాసము నుండి గంగను పాతాళ లోకానికి తీసుకురావాలన్న భగీరథ ప్రయత్నంతోనే అపర భగీరథుడు గా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి నిలిచారన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారన్న సంఘటనలకు భగీరథ అనే పదం వినియోగిస్తారు అన్నారు. త్రాగునీరు కోసం అల్లాడిపోతున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని, త్రాగునీరు కొరత లేకుండా ప్రజలకు గోదావరి జలాలను వేలకోట్లను వెచ్చించి వేల మైళ్లను దాటిస్తూ ఇంటింటికి మిషన్ భగీరథ పేరుతో త్రాగు నీటి ని అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. సంఘ నాయకులు కోరిన విధంగా వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కార్మిక శాఖ నుండి తాపీ మేస్త్రీ లకు రిజిస్ట్రేషన్లు చేయిస్తామన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో పనిచేసేవారు 40 వేల మంది ఉన్నట్లు అంచనా ఉందన్నారు. కమ్యూనిటీ భవనం నిర్మాణ విషయంలో ప్రజాప్రతినిధులచే నిధులు కేటాయించుకోగలిగితే ప్రభుత్వ భూమిని ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య చికిత్సలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివద్ధి శాఖ అధికారి నరసింహస్వామి బీసీ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విరిగి పడిన కొమ్మ - పొంచి ఉన్న ప్రమాదం

**నవతెలంగాణ-గార్ల**


మండలంలో ఇటివల వీచిన గాలి దుమారానికి మండలంలోని గోపాలపురం-పోచారం ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ చెట్టు పై పెద్ద కొమ్మలు విరిగి పడి వాహనదారులకు,పాదచారులకు ప్రమాదం పొంచి ఉందని భయాందోళనలకు గురౌతున్నారు. పినిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో రహదారి వెంబడి ఉన్న భారీ వక్షం కొమ్మపై మరో కొమ్మ విరిగి పడి రహదారి మధ్యలో చెట్టు పై రెండు కొమ్మలు విరిగి పడి ఎప్పుడూ వాహనదారులు,పాదచారుల పై పడుతోంది నని బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు.అసలే ఎండకాలం కావడంతో కొమ్మలు ఎండిపోయి ఎప్పుడూ రోడ్డు పై వెళ్తున్న వాహనదారులపై పడే ప్రమాదం పొంచి ఉందని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కొమ్మ లను తొలగించాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

## బిజెపి హటావ్....దేశ్ కోబదావ్



**నవతెలంగాణ-కేసముద్రం**

మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అధ్యక్షతన ఇంటింటికి సిపిఐ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిదిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పాల్గొని మాట్లా డుతూ రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ జయంతి అయిన 2023 ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు బిజెపి హటావ్... దేశ్ కోబదావ్' పేరుతో దేశవ్యాపితంగా ప్రతీ రాష్ట్రంలో, ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమైక్యత, సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రమాదకర ఫాసిస్టు నిరంకుశ, హిట్లర్ తరహా పాలనను అందిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి వామపక్ష, ప్రగతిశీల, లౌకిక ప్రజాస్వామిక శక్తులతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్య పరిచే విధంగా ప్రజా పోరు యాత్రను చేపట్టడం జరిగింది, ఇటింటికి సిపిఐ అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం సందర్శించాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిన భాగంలో జిల్లాలో అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రతి ఇంటికి సిపిఐ ద్వారా లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వరంగ సంస్థల విధ్వంసానికి బిజెపి ప్రభుత్వం తలపెడుతుందన్న విషయాలను ప్రతి ఇంటికి తెలియచేస్తామని అన్నారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

7

జయశంకర్-భూపాలపల్లి, ములుగు

శుక్రవారం 28 ఏప్రిల్ 2023




# నేలబారిన వరి పొలాలకు పరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దావుద్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కోతకు వచ్చిన వరి పొలాలపై వర్షం, ఈదురు గాలులతో చెల్లాచెదురుగా పడి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి దావూద్ అన్నారు. గురువారం మండలం లోని శివాపురం. గోగుపల్లి. పెద్ద వెంకటాపురం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. అనంతరం



దావూద్ మాట్లాడుతూ ఆరుకాలం నానా ఇబ్బం దులు పడి పంటలు పండిస్తే చేతికి వచ్చిన పంట నీట మునగడం, రాలిపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. శివపురానికి చెందిన కన్నెబోయిన సాంబరాజు, పెద్ద వెంకటాపురం కు చెందిన బైరెడ్డి మల్లారెడ్డి పొలం మొత్తం నేలబారాయన్నారు. అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కన్నెబోయిన సాంబరాజు. బైరబోయిన విష్ణు. మోకాల రంజిత్. ఎస్కే అల్లావుద్దీన్. కోరం ప్రసాద్. వంక బాబురావు. నక్కల మధు. వంక పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు............

### పార్టీ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి సుబ్బారావును మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ, సొసైటీ డైరెక్టర్ నర్రా శ్రీధర్, మల్లూరు దేవస్థానం డైరెక్టర్ యర్రంశెట్టి రామకృష్ణ, యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి పరామర్శించారు. గురువారం ఆసుప్రతి నుండి ఇంటికి వచ్చిన సుబ్బారావును పరామర్శించిన నాయకులు ఆరోగ్యం జాగ్రత్త చూసుకోవాలని త్వరగా కోలుకోని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.

### పాదయాత్రలో నేలపోగుల ఎంపిటిసి

నవతెలంగాణ-లింగాలఘనపురం

నియోజకవర్గ పరిధి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క రెండో రోజు గురువారం పాదయాత్రలో భాగంగా మండల నాయకులతో నేలపోగుల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్రలో నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య, యువ నాయకులు దీలిప్ రెడ్డి, గైని ప్రవీణ్, పన్నీరు అరుణ్, శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన బోయిని అంజమ్మ అకాల మరణంపొందింది. బాధిత కుటుంబాన్ని గురువారం కల్లుగీత కార్మిక యువజన సంఘం సభ్యులు పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు. సభ్యులు ఎడ్ల రాజు, బోయిని రమేష్, సోమ వెంకన్న, ఎడ్ల వసంత్, పులకరం యాకయ్య (టెంట్), రాగుల వెంకటేశం, ఎడ్ల కిషన్, బోయిని శ్రీను, ఆకుల నాగరాజు, గంగాదేవి క్రాంతి కుమార్, బోయిని వెంకటేశం (గడ్డం), మేడ బోయిన చంద్రశేఖర్, బోయిని లక్ష్మణ్, మేడ బోయిన రామచంద్రయ్య, ఎడ్ల బిక్షపతి, బెజ్జం అశోక్ తతదితరులు పాల్గొన్నారు.

### సామాజిక న్యాయవేదిక పరామర్శ

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని బంధాలలో పది రోజుల క్రితం నాలి నర్సయ్య అనే ఆదివాసి గిరిజన పెద్దమనిషి మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని సామాజిక అన్యాయ వేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ ఆమె అనుచరులతో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం, నూతన వస్త్రాలను అందించారు. అనంతరం బంధాలలోని పుర వీధుల్లో పర్యటించి పరిశీలించారు. ఆదివాసి గిరిజనుల జీవన విధానం అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ వాసులు ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. ఏజెన్సీ లోని విద్య, వైద్య, ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. మహిళా సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 18న వడదెబ్బతో మృతి చెందిన మండల కేంద్రంలోని సాయిని గణేష్ కుటుంబానికి 2001-02 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ తోటి స్నేహితులు గురువారం రూ.80వేల500 ఆర్థిక సహాయం అందజేశారు. అన్ని వేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గణేష్ కూతురు రీతు పేరుతో డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అక్కపల్లి రాజేష్, ద్రోణాచారి, కీర్మాన్, నాగేంద్రబాబు, చిప్ప లక్ష్మినారాయణ, రేణుక, మానస, ఉమాదేవి, ఖాజా, మాదాసి సంతోష్, నాగేంద్రబాబు, మద్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహారాష్ట్ర సిరొంచ లోని ఫంక్షన్ హాల్‌లో మహదేవపూర్ బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండి అలీమ్‌ఖాన్ వివాహ వేడుక గురువారం జరిగింది. మంథని నియోజకర్గ ఇంఛార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తనయుడు యువ నాయకుడు పుట్ట శ్రీహర్ష్, మహాదేవపూర్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతిబాపుతోపాటు,పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తోటి ఉపాధ్యాయుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవ్‌పూర్ మండల పరిధి కాళేశ్వరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి,పీఆర్‌టీయూ తెలంగాణ ప్రాథమిక సభ్యుడుగా, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం తెనుగుపల్లిలో ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న అరేపల్లి శ్రీనివాస్ గత వారం రోడ్డు ప్రమాదంలో కొడుకును కోల్పోయాడు. ఆయన కాలు విరిగి పుట్టెడు దు:ఖంలో ఉన్నాడు. గురువారం తోటి ఉపాధ్యాయులు ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, జిల్లా కార్యదర్శి కె అశోక్ కుమార్ పాల్గొన్నారు.

### ఏక్ భారత్ టెస్టుకు ఎంపిక

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్ పూర్

ఏక్ భారత్ టెస్ట్ భారత్ 2.0లో భాగంగా మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన అట్ల రాజు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన డివిజన్ కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ యువ సంగ్రామం ఫేస్ 2లో భాగంగా ఈనెల 29నుంచి మే 4వరకు ఉత్తరాఖండ్ లో ఈ పరీక్ష జరుగుతాయని, రాష్ట్ర యువసంగ్రామం అధికారి, ఎన్ఐటి అధ్యాపకులు శ్రీనివాస్ రాజు ఎంపిక పట్ల అభినందనలు తెలిపారు.

### కలెక్టర్ దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం శ్రీ బుగులు వెంకటేశ్వరుని జిల్లా కలెక్టర్ శివలింగయ్య గురువారం దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా స్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. కలెక్టర్‌కు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ముఖమండపంలో వేద పండి తులు ఆశీర్వచనం అందించారు. ఆలయ వేద పండితులు మంత్రోచ్ఛరణతో ఆశీర్వాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఐ ప్రవీణ్‌పై డీసీపీకి ఫిర్యాదు

నవతెలంగాణ-లింగాలఘనపురం

తమ భూమి దౌర్జన్యంగా కడిలు పాతిచ్చినందుకు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ పై జనగామ డిసిపి కి బుధవారం ఫిర్యాదు చేసినట్లు మొరిగాడి మహేష్ తెలిపారు. మండలంలోని కళ్లెం గ్రామంలో రెవెన్యూ పరిధిలో 417,418,419,420,421, 422,423 సర్వే నెంబర్లులో ఏడు ఎకరాల భూమి తన భార్య మొరిగాడి శారద పేరుపై పట్టా పాసు పుస్తకం, అన్ని రికార్డులు ఉన్నాయన్నారు. ఎస్ఐ ప్రవీణ్ డాక్టర్ వెంకటేశ్వర్లుతో కుమ్మక్కై తన భూమిపై వచ్చి డాక్టర్‌కు అండగా నిలబడి అసభ్యకరంగా మాట్లాడాడని అన్నారు. నీ దిక్కు ఉన్నచోట చేప్పుకో అంటూ దౌర్జన్యం చేసి తన భూమి లో రాళ్ల పాతించారన్నారు. ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఈనెల 29న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ - ములుగు

వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా తాడ్వాయి సమ్మక్క బాలుర విద్యార్థి ఆలయంలో ఈనెల 29న ఉచిత ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుతారి సతీష్ గురువారం తెలిపారు. హైదరాబాదులోని వనవాసి కళ్యాణ పరిషత్ శ్రీరామ విద్యార్థి నిలయం హాస్టల్ 2023-24కి కాను పదో తరగతి పరీక్షల కు హాజరైన వారు, ఉత్తీర్ణులైన వారు, పై చదువులకు అభ్యసించదలచిన గిరిజన విద్యార్థులకు ప్రవేశాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. 29న తాడ్వాయి వనవాసి కళ్యాణ పరిషత్ హాస్టల్లో ఉదయం 10 గంటలకు ఉచిత ప్రవేశ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా సంఘటన మంత్రి నూనె రాజును 8985236230లో సంప్రదించాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో కార్మికుల వద్దకు సీపీఐ

- జిల్లా కార్యవర్గ సభ్యుడు మండల కార్యదర్శి జువారి రమేష్

నవతెలంగాణ-జఫర్‌గడ్



గురువారం మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించినట్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మండల కార్యదర్శి జువారి. రమేష్ తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతి రేకించాలని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని నల్లధనం తీసుకొచ్చి ప్రతి పౌరునికి 15లక్షల రూపాయలు అకౌంట్లో వేస్తానని చెప్పి నేడు ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ వ్యక్తుల చేతిలో పెడుతోందన్నారు. ధన మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.పిల్లలు చదివే చదువులో మనుస్మృతిని ఆర్ ఎస్ఎస్ మత విద్వేషాలను రెచ్చగొట్టే భావజాలాన్ని జొప్పించడం సిగ్గుచేటన్నారు. మోడీ అధికారంలో వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారన్నారు.మోడీని గెద్దే దింపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రానున్న రోజుల్లో జరిగే ప్రజా ఉద్యమాల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పెండ్యాల. సమ్మాయా, మంద.బుచ్చయ్య, సతీష్, మధు ,రాజు, ఐలయ్య, మహేందర్, లక్ష్మయ్య ,రాజిరెడ్డి ,గడ్డం రాజు, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : టీడీపీ

నవతెలంగాణ-భూపాలపల్లి



రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని టిడిపి జిల్లా నాయకులు మొక్కిరాల జనార్దన్ రావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ రైతుబంధు ఇస్తున్నామనే పేరుతో రైతుకు వడగండ్లు,అకాల వర్షాల రూపంలో వచ్చే కష్టకాలంలో, రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపాల్సిన భాధ్యతను ప్రభుత్వం మరిచిపోయింద న్నారు. సబ్సిడీలు ఎత్తేసి రైతుబంధు రూపములో అందే సహాయం కంటే ఎక్కువ కోల్పోయేలా చేసిందన్నారు. కొన్ని రోజుల క్రితం వచ్చిన వడగండ్ల వానల వల్ల దెబ్బతిన్న పంటలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 10వేల రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందని,కానీ ఇప్పటి వరకు రూపాయి రైతుకు అందలేదన్నారు. నష్ట సహాయం అందక ముందే మరో దెబ్బ వడగండ్ల రూపంలో రైతు మీద ప్రకతి దాడి చేసిందన్నారు. వీటి నుంచి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోయి ఆత్మహత్యలకు,మరికొందరైతే గుండెపోటుకు గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ ముసుగేసి మహారాష్ట్రలోని బహిరంగ సభలలో తెలంగాణలో ఆత్మహత్యలు లేవని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడం అతిపెద్ద మహా మోసం అన్నారు. వరి మొక్కజొన్న మార్కెట్ యార్డుల్లో తడిసి మొలకెత్తుతున్నాయని,మార్కెట్ యార్డులో పంటలు కాపాడుకోవడానికి సరిపోయెన్ని కవర్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మహారాష్ట్ర రైతుల మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ రైతుల మీద లేకపోవడం దురదష్టకరమన్నారు. సర్వే చేసి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలన్నారు. లేనట్లయితే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ మహర్షి భగీరథుడి జయంతి

నవతెలంగాణ- ములుగు



శ్రీ మహర్షి భగీరథడు జయంతినీ పురస్కరించుకొని సంక్షేమ భవన్ లో గురువారం ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వార్యంలో శ్రీ మహర్షి భగీరథడు" జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషినల్ కలెక్టర్ వై ఎస్ గణేష్ మాట్లాడుతూ అసాధ్యం కానీ పనిని సాధ్యం చేసే ప్రతి మనిషి భగీరథుడేనని అన్నారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎస్.లక్ష్మణ్, సగర జిల్లా అధ్యక్షులు కోడిపాక రవి సగర ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సగర జిల్లా కార్యదర్శి కురిమిల్ల మహేందర్, సగర జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వరూప,సగర నాయకులు కోడిపక కట్టయ్య, నర్సయ్య, రవిచంద్ర,చిమ్ కుమార్, విజయ, రాజమణి, సురక్షిత, అనుష, జిల్లా అధికారులు తుల.రవి, వెంకటరమణ చారి, కార్పోరేషన్ సూపర్ ఇండెంట్ నాగేశ్వరావు, మరియు సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది. బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, జీవన్ విజయ్ కుమార్, కె.ఐలయ్య, రేణుక జి.గోపాల్ చారి ,రత్నాకర్, నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్



బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పూర్తిస్థాయి కమిటీనీ మహాదేవ పూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో గురువారం ఎస్‌సి సెల్ అధ్యక్షులు జక్కయ్య అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాల నా యకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేమునురి జక్కాయ్య , ఉపాధ్యక్షులుగా నిట్టురి రమేష్, రేవెల్లి శ్రీనివాస్, పల్లె రాజు తగరందేవేందర్ మెరుగు రోశయ్య తుడిచెర్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగాఇ మోతే సమ్మయ్య. కార్యదర్శి గా ఆకుదారి మల్లేష్, గోమాస స్వామి, సంయుక్త కార్యదర్శిగా కన్నూరి గట్టయ్య, నిట్టూరీ సంతోష్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మోటం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చింతకుంట్ల సతీష్, ప్రచార కార్యదర్శిగా సోదారి సమ్మయ్య చెన్నూరి రమేష్ పూతల తిరుపతితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో పుట్ట మధు అన్న ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నూతన కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ అభినందనలు

నవతెలంగాణ - కాటారం

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు కషితో మండలంలో పలు అభివద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రస్తావించిన విధంగా శ్రీధర్‌బాఇబు కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలకు నిధులు కేటాయిస్తానని మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ధన్వాడ గ్రామంలో గ్రామ ప్రవేశ అర్చ్ కు పది లక్షలు, చింతకాని గ్రామపంచాయతీలో 2 ఐమాస్ లైట్లకు 2.50 లక్షలు, విలాసాగర్ గ్రామంలో మల్లన్న దేవాలయం దగ్గర కమ్యూనిటీ హాలుకు మూడు లక్షలు మంజూరు చేశారన్నారు. కాటారం గ్రామపంచాయతీలో గల షలిమ్ ప్రార్థన మందిరం కమిటీ హాలుకు 10 లక్షలు, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాలు కు 10 లక్షలు ఇలా తదిర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి, సర్పంచులు అంగజాలకు అశోక్ కుమార్, ఆత్మకూరి రాజయ్య యాదవ్, రఘురాం నాయక్, జంగిలి నరేష్, కోడి రవికుమార్, ఎంపీటీసీ బోడ మమత నరేష్,, రూప ఓం సింగ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివ సాయి కష్ణ, మేడిపల్లి కిరణ్, ఉమా శంకర్, కుమ్మరి అశోక్, వెంకట్ రాజం, తిరుపతి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించబడుతున్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం అభివృద్ధి కార్యవర్గ సమావేశాన్ని గురువారం విశ్వబ్రా హ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహ్మంగారి ఆలయ నిర్మాణ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లాలోని వివిధ మండ లాల నుండి ప్రాంతాల నుండి విశ్వబ్రాహ్మణులు అదిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం విశ్వబ్రాహ్మణులు ఆలయ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆలయానికి కుల సంఘం నాయకులు ఆలయ అభివద్ధికి సహకరించాలని, 5 గుంటల స్థలంలో బ్రహ్మంగారి ఆలయాన్ని నిర్మిం చడానికి విశ్వబ్రాహ్మణ సంఘం ముందుకు వచ్చిందని జిల్లా అధ్యక్షులు రాజన్న సమావేశంలో మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుండి వివిద పనుల పై జిల్లా కేంద్రానికి వచ్చే విశ్వబ్రాహ్మణులకు అన్ని రకాల ఏర్పాట్లతో ఆలయ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయునట్లు తెలిపారు. సంఘం నాయకులతో కలసి ఆలయ అభివద్ధి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఎలకతుర్తి రాజన్న చారి, కూరెళ్ల రామాచారి, చల్లూరి మహేందర్ చారి, గుంటోజు శంకర్ చారి, కడివెండి తిరుపతిచారి, బసవోజు మహేష్ చారి, రెసోజు వేణుగోపాల్ చారి, బెజ్జంకి రమేష్ చారి కందోజు సత్యనారాయణ చారి, కందారపు మధుకర్ చారి, చిన్నోజు సూర్యనారాయణ చారి,పానుగంటి రాజయ్య చారి, శ్రీమంతుల నరసింహ చారి, రేసోజు శ్రీధర్ చారి, మడిపోజు మహేష్ చారి, కూరెళ్ల సాంబయ్య చారి, కాగితపు శ్రీనివాస్ చారి, పోలోజు రామ్మూర్తి చారి లను ఆలయ అభివద్ధి కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు బ్రహ్మంగారి నూతన ఆలయ నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తామని, ఆలయ అభివద్ధికి తోడ్పడుతామని, సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఆన్‌సాన్‌పల్లి కాంగ్రెస్ ఎస్టీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య ఆదేశాల మేరకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ అధ్యక్షుడు అజ్మీర బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో ఆన్ సాన్ పల్లి కాంగ్రెస్ ఎస్టీ నూతన కమిటీ వేసినట్లుగా తెలిపారు. అధ్యక్షుడుగా గూగులోతు పీకా నాయక్,ఉపాధ్యక్షుగా రాములు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా భూక్య రాజ,కోశాధికారి: భూక్య లక్ష్మణ్, కార్యదర్శి భూక్య సంతోష్, కార్యవర్గ సభ్యులుగా గూగుల్ జైల్ సింగ్,అజ్మీర రాజ్ ఎన్నికయ్యారు. సర్పంచ్ గూగులోత్ జగన్ నాయక్, ఎంపీటీసీ భూక్య సప్న రఘు, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## 30న స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ

నవతెలంగాణ-చిట్యాల



స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు శీలపాక నాగరాజు అన్నారు గురువారం మండల కేంద్రంలో డిఎస్‌పి ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్య స్థాపనకై డాక్టర్ విశా రదన్ మహరాజ్ చేస్తున్న పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు కట్కూరి నరేందర్, గౌడ సంఘంమండల అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, పద్మశాలి వివర్స్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షులు ఈగ కోటి హాజరై ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలం గాణలో అగ్రవర్ణాల పాలనకు చరమగీతం పాడాలన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలు పాల కులుగా ఎదగాలని మండల అధ్యక్షులు శీలపాక నాగరాజు మహారాజ్ అన్నారు ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆత్మబలిదనాలు చేసుకున్నది బహుజనలైతే రాజ్యా ధికారం మాత్రం అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. విశారదన్ మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ఈనెల 30న హైదరాబాదులో ముగుస్తుందని అన్నారు. ఈ ముగింపు భారీ బహిరంగ సభ హైదరాబాద్ ఎల్బీనగర్ సరూర్ నగర్ క్రీడా మైదానంలో కాన్సీరామ్ రణ స్థలంలో జరుగుతుందని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జిల్లా కోశాధికారి పుల్ల అశోక్ మహారాజ్, చిట్యాల మండల ఉపాధ్యక్షుడు నేరెళ్ల రమేశ్ మహారాజ్, గ్రామ కమిటీ సభ్యులు శశికుమార్ మహారాజ్ గ్రామ నాయకులు పుల్ల సందీప్ మహారాజ్, కట్కూరి రాజేందర్, బొట్ల రాజయ్య, జై గౌడ సంఘము మండల యూత్ అధ్యక్షులు ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీల పునర్నిర్మాణం చేపట్టాలి

- ఎంఎస్పి జిల్లా నాయకులు కోయ్యల సత్యం మాదిగ

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎంఎస్పి ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ భట్టు విజయ్ మాదిగ నాయకత్వంలో గోట్ విలేజ్ మిషన్ 50 రోజుల పని దినాల కార్యక్రమం పురస్కరించుకొని మహాదేవపూర్ , పలిమెల మండల కేంద్రంలో ప్రతి మాదిగ పల్లెలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వీహెచ్పీఎస్ మహిళా విభాగం నూతన గ్రామ కమిటీలను పూర్తి చేయాలని గురువారం నాయకులు కోరారు. మంద కష్ణ మాదిగ తలపెట్టిన మే 5న చలో వరంగల్‌ను విజయవంతం చేయాలని కోరారు. మహాదేవపూర్, పలిమెల మండలాల బాధ్యులుగా నియమించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద కుమార్ తెలిపారు. జిల్లా నాయకులు కొయ్యల సత్యం మాదిగ, మండల నాయకులు తుడిచెర్ల దుర్గయ్య మాదిగ ,జిల్లెల్ల నాగరాజు మాదిగ ఆయిల సమ్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు లింగాల నిఖిల్ మాదిగ, కొయ్యల శ్రీనివాస్ మాదిగను నియమించారు.

## పంట నష్టం పై సర్వే

నవతెలంగాణ-లింగాల గణపురం

మండలంలోని మంథోనిగూడెం, కళ్లెం, మానిక్యపూరం గ్రామాలలో గురువారం పంట నష్ట పరిహారం సర్వే మండలవ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు చేపట్టారు. సర్వే బృందం, ఎంఆర్ఐ శంశర్ అలి, ఏఈఓ శ్రీనివాస్, వీఆర్ఏ హమీద్ ఆధ్వర్యంలో నేడు లింగాలఘనపురం నాగారంలో సర్వే చేపడతారన్నారు.

## ఫిర్యాదు అందిన 48 గంటల్లోపే న్యాయం

- జిల్లా ఎస్పీ శ్రీ గౌస్ ఆలం అభినందన

నవతెలంగాణ - ములుగు



ఫిర్యాదు అందుకున్న 48 గంటల లోపే బాధితునికి 99,999 రూపా యలను రికవరీ చేసి బాధితుని ములుగు జిల్లా సైబర్ క్రైమ్ టీం జిల్లా ఎస్పీ శ్రీ గౌష్ ఆలం చేతుల మీదుగా అప్పగించారు. ములుగు మండలం కాసిందేవపేట్ గ్రామానికి చెందిన గుంటి శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగరీత్యా విఆర్ నగర్ బోరబండ హైదరాబాద్ లో నివాసం ఉంటున్నాడు. తన యొక్క సిమ్ పనిచేయడం లేదని కొత్త సిమ్ తీసుకున్న శ్రీకాంత్ అదే రోజు తన స్వగ్రామమైన కాసిందేవపేటకు చేరుకున్నాడు. ఒకరోజు గడిచిన యాక్టివేషన్ కాకపోవడంతో ములుగు లోని సంబంధిత స్టోర్ కి వెళ్లి యాక్టివేషన్ చేయించుకున్నాడు. కొద్ది సేపటికే తన అకౌంట్ నుండి 99,999 రూపాయలు బ్యాలన్స్ హీరో ఇండియా ప్రైవేట్ లిమిటెడ అనే సంస్థకు బదిలీ అయినట్లు మెసేజ్ వచ్చింది. కంగుతిన్న బాధితుడు తన బ్యాలెన్స్ చెక్ చేసుకోగా తన ఖాతా నుండి తన ప్రమేయం లేకుండా మోసపురితంగా నగదు బదిలీ అయినట్లు గ్రహించి వెంటనే ఎస్ఐ పవన్ కుమార్‌కి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ సైబర్ క్రైమ్ టీంకు ఫిర్యాదును బదిలీ చేశారు. ఫిర్యాదు అందుకున్న సైబర్ క్రైమ్ టీం తక్షణమే తన ఖాతాను ఫ్రీజ్ చేసి బాధితుడు నష్టపోయిన విధానంను తెలుసుకొని తగువిధంగా చర్యలు చేపట్టి 48 గంటలు గడవకముందే గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గౌష్ ఆలం చేతుల మీదగా బాధితునికి డబ్బులు అప్పగించారు. ప్రతిభ కనబర్చిన సైబర్ క్రైమ్ టీం కానిస్టేబుల్ జహూర్, రహీం లను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎవరూ కూడా అసంబంధిత లింక్ లను ఓపెన్ చేయకూడదని అన్నారు. ఎవరైనా ఎక్కువ డబ్బులు ఆశ చూపి తమ యొక్క వ్యక్తిగత వివరాలైన బ్యాంకు పాస్వర్డ్ లాంటివి అడిగితే తెలియపరచకూడదని. బ్యాంకు సంబంధిత వివరాలను గొప్యంగా ఉంచుకోవాలని అన్నారు. సైబర్ క్రైం బారిన పడితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ టీం కానిస్టేబుల్ జహూర్, రహీం పాల్గొన్నారు.

## అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ద్వారా ఉచిత న్యాయ సలహాలు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ్ బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్



అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందొచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పారంభించారు. న్యాయ సహాయ కేంద్రం రైతు అవగాహన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్ మాట్లాడుతూ రైతులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి న్యాయం జరిగేందుకు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లు పనిచేస్తాయని అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ్‌బాబు మాట్లాడుతూ రైతు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లు న్యాయ పరమైన ఉచిత సేవలు అందిస్తామని అన్నారు. బేటి పడావో బేటి బచావో ఆడపిల్లలకు వరం లాంటిదని అన్నారు. జిల్లాల కలెక్టర్లు ద్వారా న్యాయం జరగకపోతే లీగల్ సెల్ అథారిటీను సంప్రదించవచ్చని అన్నారు. ఎంపీపీ రాణి బాయ్ మాట్లాడుతూ మండల రైతులుఎక్కువ నకిలీఎరువులు ల వలన నష్టపోతున్నారని అన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీఉపయోగం లేదన్నారు. రైతుకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి,మద్ది చెట్టపై దసలి పంట పండించే రైతులకు భీమా సదుపాయం కల్పించేందుకు, అటవీ గిరిజనుల ఉత్పత్తులకు మార్కెట్ ఉండేలా చూసేందుకు న్యాయ పరమైన సహకారం అవసరమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, ఎంపిపి బి రాణి బాయి, జడ్పీటీసీ గుడాల అరుణ,సి ఐ కిరణ్,ఎస్ ఐ రాజ్ కుమార్,ఏ ఈ ఓ ప్రభావతి,ఏ వో ధర్మేంధర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, అడ్వకేట్‌లు రాము, అబ్దుల్ కలాం,మెచినేని శ్రీనివాస్, రాకేశ్, శ్రీనివాస్, నాయకులు,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిధులు మజూరు చేయాలి : ఎంపీటీసీ

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని కొండంపేట ఉరచేరువు మత్తడి,పొలాలకు నీరు సరఫరా అవ్వడానికి 400 మీటర్ల వరకు కాల్వల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వల్లే%శీ%కుంట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడారు. చెరువు మత్తడి చెడిపోవడం,ఇందుకు తోడుగా పొలాలకు నీరు సరఫరా అయ్యే కాల్వలు సరిగ్గా లేకపోవడంతో పొలాలకు సలాలంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నట్లుగా చెప్పారు. కాల్వల శుభ్రం లేకపోవడంతో నీరు వధాగా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు మత్తడి,కాల్వల కోసం నిధులు మంజూరు చేస్తే చెరువు ఆయకట్టు రైతుల ఇబ్బందులు తొలిగి బంగారు పంటలు పండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్ నాయక్

నవతెలంగాణ- ములుగు

అకాల వర్షాలతో పంటను సమయం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండు రోజుల క్రితం అకాల వర్షంతో సన్నచిన్న కారు రైతులు పంట నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుల పంటలను జిల్లా అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందించాలన్నారు.

## గ్రామపంచాయతీల్లో జరిగే అవినీతికి అధికారులే బాధ్యత వహించాలి : బీజేపీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి మండల పరిషత్ అధికారులే భాధ్యత వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు లోడె శ్రీనివాస్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బుదవారం జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రికార్డులు లేకుండా కార్యదర్శులు భారీ ఎత్తున నిధుల దుర్వి నియోగం చేసినట్లు గుర్తించి వారికి షోకాజు నోటీసులివ్వడమే నిదర్శణమన్నారు. ఇప్పటికే నిధుల దుర్వినియోగంపై మండలంలోని నర్సాపురం బోరు, కత్తిగూడెం పంచాయతీ కార్యదర్శులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందేనన్నారు. నిధుల దుర్వినియోగం వెను మండల పరిషత్, స్పెషల్ అధి కారుల హస్తమున్నట్లు తమ పరిశీలనలో తేలిందని అన్నారు. గ్రామ సభలు నిర్వహిం చకుండా పంచాయతీ కార్యదర్శులు ఇష్టారాజ్యంగా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అదనపు జిల్లా కలెక్టర్ గుర్తించినందున షోకాజ్ నోటీసులు కాకుండా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మండలానికి కేటాయించిన నిధులు వాటి వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని సమాచార హక్కు చట్టం పరిధిలో కోరితే ఇంతవరకు ఇవ్వట్లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీల్లో జరిగే అవినీతిపై బీజేపీ మండల వ్యాప్తంగా నిరసన దీక్షలు చేపడుతుందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## బస్టాండ్, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రం లొబస్టాండ్ , సులభ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలి అని గురువారం తాసిల్దార్ కార్యాలయంలోబీజేపీ రేగొండ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అధ్యర్యంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణ కోసం స్థలం కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిషిధర్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు దాసరి అనిల్ రాజు మల్లేష్ కూరాకుల మల్లయ్య పాల్గొన్నారు.

## గురుకుల బాలికలహాస్టల్ కాంపౌండ్ వాల్ పెంచాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

దామరకుంట దుబ్బ గూడెంలో ని బాలికల హాస్టల్ గురుకుల పాఠశాల కాంపౌండ్ వాల్ పెంచాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య ఒక ప్రకటనలో కోరారు. వాల్ ఎత్తు పెంచకుంటే ఆందోళన చేపడతామని అన్నారు.